

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 363 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 29, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# ఖాకీ ప్రతిష్టకు.. ఖద్దరు ముప్పు !





- పోలీసుల సేవలను శాసిస్తున్న ప్రజాప్రతినిధులు
- పోలీస్ ప్రతిష్టను పక్కదారి పట్టిస్తున్నారు
- ఉన్నోళ్లకు ఒక చట్టం లేనోళ్లకు ఒక చట్టంలా మారిపోతున్న పోలీస్ సేవలు
- ప్రభుత్వ వ్యతిరేకవర్గాలపై పనికట్టుకుని విరుచుకుపడుతున్నారు
- నేటి కాలంలో పేదల పక్షాన నిలబడుతున్న పోలీసులు ఎంత శాతం
- ఉన్నత అధికారుల కండ్లుగప్పి వ్యాపారాలు చేస్తున్న పోలీసులను పసిగట్టేదెన్నడు
- భూ కబ్జాలకు పాల్పడుతున్న పోలీసు అధికారులకు చక్కని పోస్టింగులా!
- అంతా సమిష్టిగా కలిసికట్టి వ్యాపారం చేస్తున్నట్టుగా ఉంది
- ఎస్బి,ఇంటలిజెన్స్,సిఐడి, ట్రాఫిక్ అధికారుల సేవలు మాత్రమే మెరుగున పడుతున్నాయి
- పలు పత్రికల కథనాలకు విలువనివ్వని పోలీసు అధికారులు : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

పేదల పక్షాన నిలబడాల్సిన పోలీస్ అధికారుల శాతం దినదినానికి తగ్గిపోతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.రాష్ట్ర పోలీస్ శాఖ ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కొంతమందికి పోలీసులకు చట్టం చుట్టంల మారిపోతున్నందున రాష్ట్రంలో ఎన్ని సమస్యలు సృష్టించబడుతున్నాయో గుర్తు చేశారు.నిరంతరం విధుల్లో ఉంటూ ప్రజారక్షణ కోసం పోలీస్ ప్రతిష్ట కోసం పాటుపడుతున్న అధికారులను ప్రజలు గమనిస్తూ గౌరవించుకుంటున్నారన్నారు. రాజకీయ నాయకులకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే పోస్టింగులు తెప్పించుకొని వాళ్లను బానిసలకన్నా హీనంగా మలుచుకుంటూ రాజకీయ ప్రత్యర్థులపై ప్రజాప్రతినిధుల వ్యతిరేకులపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వ్యక్తులపై బలవంతంగా అక్రమ కేసులు కడుతూ ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా నీరుగారిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పకడ్బందీగా ఉండవలసిన సీసీ కెమెరాలు సరిగా పని చేయకపోవడానికి ప్రధాన కారణాలు ఏమిటంటే ప్రశ్నించారు. స్టేషన్

- మిగతా 2లో..





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## ట్రాన్స్‌జెండర్‌కు పరీక్ష హాల్‌లోకి నో ఎంట్రీ..

- పేరు మార్చుకోవడమే తప్పయ్యిందా?
- ఆర్ఆర్‌బీ పరీక్షకు హాజరైన ట్రాన్స్‌జెండర్‌కు చేదు అనుభవం
- పత్రాల్లో పేర్లు వేర్వేరుగా ఉన్నాయని పరీక్షకు నిరాకరణ
- హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో ఘటన
- అధికారుల తీరుపై ట్రాన్స్‌జెండర్ సంఘాల ఆవేదన

2



## యాదాద్రి భక్తులకు శుభవార్త..

- ఎంఎంటీఎస్ రైలుకు గ్రీన్ సిగ్నల్
- హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ రైలు
- నిధులు మంజూరయ్యాయని వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- రూ.720 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ అభివృద్ధి పనులు
- తెలంగాణలో ఒకేసారి 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ
- సంక్రాంతికి హైటెక్ సిటీ స్టేషన్‌లో 16 రైళ్లకు ప్రత్యేక హాల్టింగ్

2



## హైదరాబాద్‌లో మరోసారి రికార్డు ధర

- కోకాపేటలో ఎకరం రూ.150 కోట్లు
- గండిపేట మండలం కోకాపేటలో ఎకరం భూమి ం రూ.151.25 కోట్లు
- నియోపొలిస్ లేఅవుట్ ప్లాట్ నెంబర్ 15, 16లో వేలం
- 9.06 ఎకరాలను వేలం వేయగా సమకూరిన రూ.1,353 కోట్ల ఆదాయం

2




## డబ్బు కోసమే తప్పు చేశా..

- ఇకపై పైరసీ జోలికి వెళ్లను: ఐబొమ్మ రవి
- పోలీసుల కస్టడీలో నోరు విప్పిన ఐబొమ్మ నిర్వాహకుడు రవి
- విదేశీ పౌరసత్వంతో తప్పించుకోవచ్చని భావించానన్న నిందితుడు
- ఆరేళ్లుగా దొరక్కపోవడంతో నెట్‌వర్క్‌ను విస్తరించినట్లు వెల్లడి




వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# డబ్బు కోసమే తప్పు చేశా..

**ఇకపై పైరసీ జోలికి వెళ్లను: ఐబొమ్మ రవి**
**పోలీసుల కస్టడీలో నోరు విప్పిన ఐబొమ్మ నిర్వాహకుడు రవి**
**విదేశీ పౌరసత్వంతో తప్పించుకోవచ్చని భావించానన్న నిందితుడు**
**ఆరేళ్లుగా దొరక్కపోవడంతో నెట్‌వర్క్‌ను విస్తరించినట్లు వెల్లడి**

**హైదరాబాద్, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్) :**

పైరసీ సినిమాల కేసులో అరెస్టయిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవి పోలీసుల కస్టడీలో కీలక విషయాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. శుక్రవారంతో రెండో రోజు విచారణ ముగియగా, ఉదయం నుంచి మౌనంగా ఉన్న రవి మధ్యాహ్నం తర్వాత పెదవి విప్పినట్లు సమాచారం. విదేశీ పౌరసత్వం ఉండటంతో పైరసీ గుట్టు బయటపడినా చట్టం నుంచి సులభంగా తప్పించుకోవచ్చని భావించినట్లు రవి అంగీకరించినట్లు తెలిసింది. గత ఆరేళ్లుగా తనను ఎవరూ పట్టుకోలేకపోవడంతో, అదే ధీమాతో తన నెట్‌వర్క్‌ను దేశ, విదేశాల్లో బలోపేతం చేశానని విచారణలో వెల్లడించాడు. "మొదట్లో కేవలం డబ్బు సంపాదించాలనే ఆలోచనతో చేశాను. చేస్తున్నది తప్పని గుర్తించలేకపోయాను" అంటూ పోలీసుల ఎదుట పశ్చాత్తాపం వ్యక్తం చేసినట్లు సమాచారం. జైలు నుంచి బయటకు వచ్చాక పూర్తిగా మారిపోతానని, మళ్లీ పైరసీ జోలికి వెళ్లనని పోలీసులను వేడుకున్నట్లు తెలిసింది. మరోవైపు, ఈ కేసులో పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. రవికి దేశ, విదేశాల్లో ఉన్న ఏజెంట్లు, ఉద్యోగుల వివరాలను సేకరిస్తున్నారు.

# ట్రాన్స్‌జెండర్‌కు పరీక్ష హాల్‌లోకి నో ఎంట్రీ..

**పేరు మార్చుకోవడమే తప్పయ్యిందా?**
**ఆర్ఆర్‌బీ పరీక్షకు హాజరైన ట్రాన్స్‌జెండర్‌కు చేదు అనుభవం**
**పత్రాల్లో పేర్లు వేర్వేరుగా ఉన్నాయని పరీక్షకు నిరాకరణ**
**హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో ఘటన**
**అధికారుల తీరుపై ట్రాన్స్‌జెండర్ సంఘాల ఆవేదన**

**హన్మకొండ, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్) :**

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఆర్ఆర్‌బీ) నిర్వహించిన ఉద్యోగ పరీక్షలో ఓ ట్రాన్స్‌జెండర్ అభ్యర్థికి తీవ్ర నిరాశ ఎదురైంది. ధ్రువపత్రాల్లో పేర్లు వేర్వేరుగా ఉన్నాయన్న కారణంతో అధికారులు ఆమెను పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. ఈ సంఘటన శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వరంగల్ జిల్లా శంభునిపేటకు చెందిన భూక్య అజయ్‌సింగ్ (అలియాస్ అక్షయ), పదో తరగతి తర్వాత ట్రాన్స్‌జెండర్‌గా మారి తన పేరును అక్షయగా మార్చుకున్నారు. అనంతరం ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. ఇటీవల ఆర్ఆర్‌బీ ఉద్యోగానికి తన పదో తరగతి మెమోలోని పాత పేరుతోనే దరఖాస్తు చేసుకోగా, అదే పేరుతో హాల్ టికెట్ జారీ అయింది. శుక్రవారం పరీక్ష రాసేందుకు హసన్‌పర్తిలోని కేంద్రానికి వెళ్లిన అక్షయను అధికారులు అడ్డుకున్నారు. ఆమె పత్రాలను పరిశీలించి, ఎస్ఎస్‌సీ మెమోలో అజయ్‌సింగ్‌గా, ఆధార్, పాన్ కార్డుల్లో అక్షయగా పేరు ఉండటంతో పరీక్షకు అనుమతించబోమని స్పష్టం చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అక్షయ, కన్నీటితో పరీక్ష కేంద్రం నుంచి వెనుదిరిగారు. ఈ ఘటనపై ట్రాన్స్‌జెండర్ యాక్టివిస్ట్ రేఖ స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సాంకేతిక కారణాలతో ఒకరి భవిష్యత్తును అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని, ఇలాంటి సమస్యలపై అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు.

# యాదాద్రి భక్తులకు శుభవార్త..

**ఎంఎంటీఎస్ రైలుకు గ్రీన్ సిగ్నల్**
**హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ రైలు**
**నిధులు మంజూరయ్యాయని వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**
**రూ.720 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ అభివృద్ధి పనులు**
**తెలంగాణలో ఒకేసారి 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ**
**సంక్రాంతికి హైటెక్ సిటీ స్టేషన్‌లో 16 రైళ్లకు ప్రత్యేక హాల్టింగ్**

**యాదాద్రి, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్) :**

యాదాద్రి భక్తులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ రైళ్లను నడిపేందుకు చర్యలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు ఇప్పటికే మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో కలిసి కిషన్ రెడ్డి నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.26 కోట్ల వ్యయంతో చేపట్టిన హైటెక్ సిటీ స్టేషన్ తొలి దశ పనులు వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి పూర్తవుతాయని చెప్పారు. అనంతరం రూ.10 కోట్లతో రెండో దశ పనులు మొదలుపెడతామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైల్వే వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, ఒకేసారి 40 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి వివరించారు. ముఖ్యంగా సికింద్రాబాద్ స్టేషన్ ఆధునికీకరణకు రూ.720 కోట్లు, నాంపల్లి స్టేషన్ అభివృద్ధికి రూ.350 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం సంక్రాంతి పండుగ సందర్భంగా హైటెక్ సిటీ స్టేషన్‌లో 16 ప్రత్యేక రైళ్లకు హాల్టింగ్ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి నుంచి విశాఖపట్నం, షిర్డీ, ముంబై, మచిలీపట్నం, కాకినాడ, నర్సాపురం వెళ్లే రైళ్లు ఆగుతాయని ఆయన వెల్లడించారు.

# హైదరాబాద్‌లో మరోసారి రికార్డు ధర...

**కోకాపేటలో ఎకరం రూ.150 కోట్లు**
**గండిపేట మండలం కోకాపేటలో ఎకరం భూమి రూ.151.25 కోట్లు**
**నియోపొలిస్ లేఅవుట్ ప్లాట్ నెంబర్ 15, 16లో వేలం**
**9.06 ఎకరాలను వేలం వేయగా సమకూరిన రూ.1,353 కోట్ల ఆదాయం**

**హైదరాబాద్, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ నగర శివారులోని కోకాపేటలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. తాజాగా జరిగిన వేలంలో ఎకరం భూమి ఏకంగా రూ.150 కోట్లకు పైగా పలికింది. గండిపేట మండలం పరిధిలోని కోకాపేటలో ఇటీవల భూముల ధరలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో కోకాపేట నియోపొలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం భూమి ధర రూ.151.25 కోట్లకు చేరింది. నియోపొలిస్‌లోని ప్లాట్ నెంబర్ 15, 16లలోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా రూ.1,353 కోట్ల ఆదాయం లభించింది. గతంలో ప్లాట్ నెంబర్ 17, 18లను వేలం వేయగా ఎకరం రూ.137.25 కోట్లు పలికింది. అంతకుముందు టీజీఐఐసీ భూముల్లో ఎకరా ధర రూ.177 కోట్లుగా నమోదైన విషయం విదితమే. నియోపొలిస్‌లో 2023లో ఎకరా భూమి సగటున రూ.73 కోట్లు పలికింది. ఇప్పుడు ఆ ధర దాదాపు రెండింతలు పెరిగింది

# ఖాకీ ప్రతిష్టకు ఖద్దరు ముప్పు

మొదటి పేజీ తరువాయి

లోపల పోలీస్ అధికారులు సాధారణ ప్రజలను విచక్షణ రహితంగా కొడుతూ బండ బూతులు తిడుతున్న విధానాలను కమాండ్ కంట్రోల్ రూమ్స్ ఎందుకు పసిగడ్డ లేకపోతున్నాయని అడిగారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో రోజువారీగా కట్టబడుతున్న కేసులలో ఎక్కువ కేసులు భూ కబ్జాలకు చెందినవేనని కొన్ని స్టేషన్లను పూర్తిగా సెటిల్మెంట్ల అడ్డాలకు కేంద్రాలుగా మార్చేసి రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు మాత్రమే స్టేషన్లను శాసిస్తున్నారని పోలీస్ ఉన్నతాధికారులు సూచిస్తున్న సూచనలను తూచా తప్పక పాటిస్తున్నామంటూ పైకి చెబుతూనే లోలోపల పోస్టింగులు కల్పించిన ప్రజాప్రతినిధుల మాట జవదాటడం లేదంటూ రాష్ట్రవ్యాప్తంగా స్టేషన్ అధికారులుగా పనిచేస్తున్న పోలీసు అధికారులను తెలంగాణ ప్రజలు హెచ్చరిస్తున్నారన్నారు.ప్రజా సేవ కొరకు ప్రజాప్రతినిధులను ప్రజలు ఎన్నుకుంటే ఎన్నుకున్న ప్రజలను తొక్కేయడం కోసం పోలీసు వ్యవస్థ లోని కొంతమంది అధికారులను పావులుగా వాడుకుంటూ సమాజాన్ని శాసిస్తున్నారని తీవ్రంగా వ్యతిరేకించారు.ఎక్కడ చూసినా మామూల్ల దందాలతో పోలీస్ స్టేషన్లు పరువు తీసుకుంటున్న సంగతిని ఉన్నతాధికారులు పసిగట్టలేక పోతున్నారని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్లో వాయిస్ రికార్డులతో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తూ వాటిని పోలీసు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పసిగట్టే విధంగా నిఘా వేయాలని తద్వారానైన స్టేషన్ అధికారులు కొంత శాతమైన పేద ప్రజలకు సహాయకరంగా ఉండే ఆస్కారం ఉంటూ సేవ కోసం పని చేయాలనే భయాందోళనల మధ్య పోలీస్ వృత్తిని నిర్వహించగలరని సూచించారు.నేటి దినాల్లో పోలీసు వ్యవస్థ కొంతమందికి సహాయకంగా మారుతుందని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు.సామాన్యులకు చేయూతనివ్వడంలో కొంతమంది పోలీసు అధికారులు పూర్తి నిర్లక్ష్యాన్ని వహిస్తూ అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ఇసుక దందాలు భూ సెటిల్మెంట్లు భూకబ్జాలు పోలీసు అధికారుల వ్యక్తిగత ప్రతిభను పూర్తిగా దిగజార్చుతున్నాయని అన్నారు.రాత్రి వేళల్లో ఎక్కువ శాతం హడావుడిని ప్రదర్శిస్తూ చిన్నచిన్న టిఫిన్ సెంటర్ల దగ్గర కర్రలు పట్టుకొని సామాన్యులను కొడుతున్న కొంతమంది పోలీసులు బ్రాండ్ షాపుల దగ్గర లిక్కర్ షాపుల దగ్గర బెల్టు షాపుల దగ్గర డ్రగ్స్ కేంద్రాల దగ్గర గంజాయి అడ్డాల దగ్గర ఓయో రూముల దగ్గర,రిసార్ట్ ల దగ్గర ప్రధాన రద్దీప్రాంతాలలోని అడ్డాల దగ్గర ఎందుకు వాళ్ళ ప్రతాపం చూపించలేకపోతున్నారని తీవ్రంగా విమర్శించారు.అవినీతిలకు పాల్పడుతూ అక్రమాలకు పాల్పడుతున్న పోలీస్ అధికారులు ఉన్నతాధికారులచే సస్పెన్షన్ చేయబడుతూ అవినీతి నిరోధక శాఖ అధికారులచే పట్టుబడి జైలు జీవితాలను అనుభవిస్తున్నప్పటికిని సునాయాసంగా తిరిగి ఉద్యోగంలో చేరుతూ ఏకంగా పదోన్నతులు పొందుకోవడమే కాకుండా కష్టతరమైన పోస్టింగ్లను ఇష్ట తరంగా సునాయాసంగా పొందుకుంటూ సమ సమాజాన్ని చట్టాలను శాసిస్తున్నారన్నారు.పోలీస్ వ్యవస్థలో ఎస్బి, ఇంటెలిజెన్స్ సిఐడి విజిలెన్స్ విభాగాలు పోలీస్ సేవలకు కట్టుబడి ఉన్నట్లుగా పనిచేస్తుండడం ప్రజలకు రక్షణ విషయంలో కాస్తంత ఊరట లభిస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ శాతం పోలీస్ అధికారులకు పోస్టింగులు లభిస్తున్న స్థానాల్లో భూకబ్జాదారులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారని దానికి ప్రధాన కారణం ప్రజాప్రతినిధులు వాళ్ళ అనుచరులు బంధువులు కొనసాగిస్తున్న భూకబ్జాలకు సహాయపడే విధంగా ఉంటున్న కొంతమంది పోలీసు అధికారులను వెతుక్కోని మరి పోస్టింగులు కల్పించుకుంటూ పోలీస్ ప్రతిష్టకు పోలీస్ చట్టాలకు వ్యతిరేకంగా వ్యాపారాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.పోలీస్ వ్యవస్థను రాజకీయ స్వార్థానికి వాడుకుంటున్న ప్రజాప్రతినిధుల ఉచ్చులో నుండి పోలీస్ అధికారులకు పోలీస్ వ్యవస్థకు పక్కాగా విముక్తి లభించాలని లేనియెడల ప్రజాసేవ పూర్తిగా విస్మరించబడే ఆస్కారం ఉందన్నారు.గత ప్రభుత్వంలో ఒక్క పోస్టింగ్ కూడా మిస్ అవ్వకుండా అన్ని పోస్టింగ్లలో ఉన్న అధికారులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పోస్టింగ్లు తెప్పించుకొని ఆస్తులు పెంచుకుంటున్నారు తప్ప ప్రజాసేవను చేయడం లేదన్నారు.రాజకీయ నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోతున్న కొంతమంది పోలీసు అధికారులు ప్రజాసేవను విడమరుస్తున్నారా ఏం చేస్తున్నారనేది వ్యక్తిగతంగా పరీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దైవభక్తికి కొదవ లేకుండా ఆలయాల చుట్టూ మసీదుల చుట్టూ టెంపుల్స్ చుట్టూ తెగ భక్తితో ప్రదక్షిణలు చేస్తున్న పోలీసు అధికారులు కేవలం ప్రభుత్వం చెల్లించే జీతాలతో మాత్రమే పోలీసు విధులు నిర్వహిస్తున్నామని గుండెల మీద చేయి వేసుకొని చెప్పగలరా అంటూ సూటిగా అడిగారు.రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది సీనియర్ పోలీస్ అధికారులు సీనియర్ పోలీసులు సుదీర్ఘకాలం పోలీస్ వ్యవస్థలో పనిచేస్తున్నందున ప్రజలకు ప్రజాప్రతినిధులకు రాజకీయ నాయకులకు ప్రతిపక్ష పార్టీలకు ఎవరికి భయపడకుండా ఎవరికి లొంగకుండా ఎవరిమాటా వినకుండా ఏది నిజాయితీతో దానినే చేస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్నారని అలాంటి అధికారులను ప్రజాస్వామ్యంతో పాటు తెలంగాణ ప్రజలు కూడా గౌరవించుకుంటారని గర్వంగా చెప్పారు.పేదల పక్షాన నిలబడుతున్న పోలీసులను నేటి కాలంలో ఎంతమందిని చూడగలమంటూ గుర్తు చేశారు.పేదల పక్షాన నిలబడాల్సిన కొంతమంది పోలీస్ అధికారులు రాజకీయ నాయకుల కొమ్ముకాస్తున్నారు అని దానివల్ల పోలీస్ ప్రతిష్ట దిగజారే ఆస్కారం లేకపోలేదు అన్నారు.ఎక్కడ చూసినా పోలీస్ పోస్టింగ్లలో నిజాయితీ కలిగిన అధికారులకు తీవ్ర మోసం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాటి నుండి నేటి వరకు అధికార పక్షానికి అనుకూలంగా ఉన్న పోలీసులు అప్పనం చెల్లించుకుంటే తప్ప పోస్టింగులు దక్కాలనే ఆశలు తీర్చబడడం లేదన్నారు.ఏకంగా కొంతమంది పోలీసు అధికారులైతే నేరుగా భూకబ్జాలకు పాల్పడుతున్నారని అలాంటి వాళ్ళు పోలీస్ వృత్తికి తీరని మచ్చగా తయారవుతున్నారన్నారు.రాజకీయ నాయకులు చెబితే బలవంతపు కేసులు కట్టే దుర్మార్గపు వ్యవస్థ పోలీస్ శాఖలో అంతమొందించబడితే తప్ప సాధారణ ప్రజలకు రక్షణ లభించదన్నారు.రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల సూచనలకు విరుద్ధంగా భూకబ్జాదారులకు సహకరిస్తూ సాధారణ ప్రజలపై అక్రమ కేసులు కడుతూ అవినీతికి పాల్పడుతున్న కొంతమంది పోలీసు అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు చేపట్టడంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన జాతీయం జరుగుతుందని దానివల్ల రాజకీయ లబ్ధి పొందుకొంటున్న అలాంటి అదికారులు చర్యల్లోకెళ్లి బయటపడుతూ పోలీస్ శాఖ విలువలకు విరుద్ధమైన కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.భూ వ్యాపారాలలో ప్రైవేట్ వ్యాపారాలలో బినామీ వ్యవస్థలతో వ్యాపారాలు కొనసాగిస్తున్న పోలీసు అధికారులను గుర్తించి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.ఏ పోలీసు అధికారైనా వాళ్లు విశ్వసిస్తున్న దైవసాక్షిగా స్వార్థాన్ని వీడి ప్రజలకు సేవ చేస్తే తప్ప పోలీస్ ప్రతిష్టకు భద్రత లభించదని గుర్తు చేశారు.పోలీస్ వ్యవస్థలో తప్పుడు కేసులు కడుతూ సాధారణ ప్రజలను వేధిస్తున్న అధికారులతోపాటు అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడుతున్న పోలీసులను,అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆదాయానికి మించిన ఆస్తులను సంపాదిస్తున్న ఏ స్థాయి పోలీస్ అధికారినైనా పోలీస్ ఉద్యోగులనైన శాశ్వతంగా విధుల్లోకి వెళ్లి తొలగించబడే చట్టాలు రూపొందించబడాలని అలాంటప్పుడే ప్రజలకు పోలీసులకు మధ్య జవాబుదారీతనం ఏర్పడి ప్రభుత్వాల పలుకువడి పోలీస్ వ్యవస్థపై తగ్గుముఖం పడుతుందన్నారు.ఓవైపు ఖద్దర్ నాయకుల బెదిరింపులు మరోవైపు ఖాకి అధికారుల తప్పుడు కేసులు సాధారణ ప్రజలని ముంచేస్తున్నాయని వాటి మధ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసేవ అనే జవాబుదారుతనాన్ని పూర్తిగా పోగొట్టుకుంటుందని తెలంగాణ ప్రజలతో పాటు ప్రతి ఒక్కరూ భావించాల్సి ఉంటుందన్నారు.ప్రజా ప్రతినిధులు ఇస్తున్న సిఫారసు లేఖలతో పోలీస్ పోస్టింగులు వచ్చే పద్ధతిని పూర్తిగా రద్దు చేస్తూ నిర్మూలించాలని కేవలం పోలీస్ ఉన్నతాధికారులచే నిజాయితీ కలిగిన అధికారులకు ర్యాంకుల వారీగా సీనియారిటీ వారిగా పోస్టింగులు కల్పించే నూతన చట్టాన్ని రూపొందించి ప్రజా ప్రతినిధుల చేతిలో నుండి పోలీసు వ్యవస్థను కాపాడడంటూ రాష్ట్ర న్యాయస్థానాలను రాష్ట్ర హోంశాఖ మంత్రిని,రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ డిజిపిని రాష్ట్ర లా అండ్ ఆర్డర్ డిజిపిని కోరారు.

# కో..అంటే కోకాపేట.. కోట్లల్లో ఎకరం..

**తాజాగా ఎకరం 151 కోట్లకు అమ్మకం**
**నియోపోలీస్ ప్లాట్ల వేలంలో రికార్డుస్థాయి ధరలు**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

భూమిలో బంగారం పండుతుందని అంటుంటారు. కానీ భూములు బంగారమయ్యాయని ఇప్పుడు నిరూపితం అయ్యింది. హైదరాబాద్ లో భూముల విలువ బంగారాన్ని మించి పెరిగిపోయి రికార్డు సృష్టిస్తున్నాయి. కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేలంలో కోకాపేట నియోపోలీస్ భూములు రికార్డు స్థాయి ధర పలికాయి. రెండో విడత వేలంలో ఎకరాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. 151 కోట్ల రూపాయలు పలికి హెచ్ఎండిఎకు కోట్లు కురిపించాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపొలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్లు ఆదాయం లభించింది. హైదరాబాద్ కోకాపేట్ లో ఉన్న భూముల రెండో విడత ఈ-వేలం శుక్రవారం ముగిసింది. నియోపోలిస్ దగ్గర ఉన్న ప్లాట్ నెంబర్ 15 లో ఎకరానికి 151 కోట్ల 25 లక్షలు పలికిన ఎకరం ధర పలికి రికార్డు సృష్టించింది. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో ఎకరం ధర 147 కోట్ల 75 లక్షలు పలికింది.రెండో విడత వేలంలో భాగంగా 9.06 ఎకరాల భూమిని వేలం వేసిన ఊఓఆం .. 1,3 కోట్ల 52 లక్షల ఆదాయాన్ని పొందింది. ఎ÷-లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలకు గాను 609 కోట్ల 55 లక్షలు పొందినట్లు ఊఓఆం అధికారులు తెలిపారు. అదే విధంగా ఎ÷-లాట్ నెంబర్ 16 లో 5.03 ఎకరాలకు గాను 743 కోట్లు పొందినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో రికార్డు స్థాయిలో ఎకరానికి 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే.. కోకాపేట నియోపోలిస్ లో 29 ఎకరాలతో పాటు మూసాపేట దగ్గర ఉన్న 16 ఎకరాల భూములకు వేలం వేసేందుకు సిద్ధమైంది హెచ్ఎండీఏ.డిసెంబర్ 3, 5 తేదీల్లో మిగతా ఎ÷-లాట్లకు ఈ వేలం జరగనుంది. కోకాపేట్ నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లు, కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు 70 కోట్లు, మూసాపేట్ ప్లాట్ల కు 75 కోట్ల చొప్పున ప్రారంభ ధరను నిర్ణయించింది హెచ్ఎండీఏ. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేసే వారికి ఆకాశమే హద్దుగా ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునేందుకు అనుమతులు ఇస్తారు. ఈ లేఅవుట్‌లో అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.40 ఎకరాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్స్, 45 మీ. వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలను కల్పించారు. అలాగే కమర్షియల్, రెసిడెన్సీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ల అవసరాలకు భవనాలు నిర్మించుకునేందుకు అనుమతించనున్నారు.

# తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

**డ్రగ్స్ ముఠాలో 2వేలమంది పెడ్లర్లు**
**50మంది నైజీరియన్ల అరెస్‌తో**
**కదులుతున్న డొంక**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది. నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్ సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది. మల్నాడు రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది. దేశవ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్ వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది. రికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ డ్రగ్స్ ఆపరేషన్‌ను ఛేదించింది. ఢిల్లీలో అరెస్ట్ చేసిన 50 మందిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఈ టీమ్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వీరిని హైదరాబాద్‌కు తరలించిన తర్వాత కోర్టులో హాజరుపరచనుంది. అనంతరం వీరిని మరింత లోతుగా విచారణ జరపనుందని తెలుస్తోంది. ఈ విచారణలో మరిన్నీ కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈగల్ టీమ్ భావిస్తోంది. ఈ విచారణలో వీరు చెప్పే కీలక ఆధారాలతో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని సమాచారం.

# రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఎస్ డి పి ఐ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఎస్ డి పి ఐ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కడుగుడి ప్లాంటేషన్ దిన్నూర్ గ్రామంలో, ఎస్ డి పి ఐ పార్టీ నిర్వహించిన జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుక మరియు పార్టీ చేరికలో వందలాది మంది కార్మికులు పాల్గొని, అవగాహన కల్పించి, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన దళిత నాయకుడు బి ఎం. వెంకటేష్ మాట్లాడుతూ, హొస్కోట మరియు మహదేవపుర నియోజకవర్గాలలో తదుపరి గ్రేటర్ బెంగళూరు అథారిటీ మరియు పట్టణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ రంగాన్ని ప్రభావితం చేయడానికి ఎస్సీ ఎస్టీ మరియు మైనారిటీలు కలిసి పనిచేస్తారని అన్నారు. ఎ సి డి పి ఐ ని ముస్లిం సమాజానికి మాత్రమే చెందిన పార్టీగా చిత్రీకరించడం చాలా మందికి సరికాదని, దళితులు మరియు మైనారిటీలకు మెరుగైన రాజకీయ రంగంలో ఇది అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం ఇవ్వబడిన హక్కుల గురించి చాలా మందికి తెలియదని, భారతీయులుగా మనం రాజ్యాంగం గురించి మరింత జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కార్యదర్శి మరియు న్యాయవాది విజయన్ అన్నారు. కాగా, కడుగుడి ప్లాంటేషన్ స్థానికులు దేవ కుమార్, హలసూర్ రాజా, శివ, బాలు, సంతోష్, మునిరాజు, ఆర్.నాగరాజ్, రాజేంద్ర కుట్టి, గోపీనాథ్ చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రియాజ్ కదంబు, అంగడి చంద్రు, రిటైర్డ్ పోలీసు అధికారి దేవరాజ్, నాయకులు చిన్నస్వామి, ప్రవీణ్, ఇంత్యాస్, నయీం, బెన్. కార్యక్రమంలో కార్యదర్శి ఆసిఫ్ అక్రమ్, ఎస్‌డిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే వర్ధంతికి ఫార్మసీ కళాశాలలో ఘన నివాళులు

**వరంగల్, నవంబర్ 28(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంతి ఆచార్యులు మండ సారంగపాణి, చింత సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ జానప రెడ్డి కృష్ణవేణి, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ డీన్ ఆచార్య సమ్మయ్యతో పాటు ఆచార్యులు వెంకటయ్య, సుజాత, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో అతిథులు ఎస్‌డిఎల్‌సి ప్రాంగణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆచార్యులు మండ సారంగపాణి, చింత సమ్మయ్య పూలే జీవితం, ఆయన చేసిన సామాజిక సంస్కరణలు, భారత విద్యా చరిత్రలో ఆయన పోషించిన కీలకపాత్రపై విశదీకరించారు. వారు మాట్లాడుతూ ు భారతదేశంలో ఒకప్పుడు శూద్రులు, అణగారిన వర్గాలు, రైతు వర్గాలకు చదువు పూర్తిగా నిషేధం అయిందని, సంస్కృత గురుకులాలు గానీ, పర్షియన్ పాఠశాలలుగానీ వారిని ప్రవేశపెట్టేవి కాలేదని పేర్కొన్నారు. 1840 ప్రాంతంలో బాంబే ప్రెసిడెన్సీ పరిధిలోనే తొలిసారిగా శూద్రులకు కూడా విద్యావకాశాలు కల్పించాలని బ్రిటిష్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ఆచార్యులు పూలే దంపతుల వ్యక్తిగత జీవితంలోని సంస్కరణాత్మక ఘటనలను కూడా వివరించారు. మహార????లోని వెనుకబడిన తరగతి కుటుంబంలో పుట్టిన జ్యోతిరావు పూలే తన 13 ఏళ్ల వయసులో వివాహం అయిన 9 ఏళ్ల సావిత్రిబాయిని చదువులో ప్రోత్సహించి, ఆమెను 18 ఏళ్ల వయసు వరకు విద్యావంతురాలిగా తీర్చిదిద్దారని, ఆమెను ఇతర మహిళలకు చదువు చెప్పే విధంగా పంపిణీ చేసిన తొలి సంస్కర్తగా పూలే నిలిచారని గుర్తుచేశారు. భార్యకు విద్యా అందించడం ఆపాలని అప్పటి సంస్కారవాదులు, తిలక్ కుటుంబం కూడా హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ఆయన వెనుదిరగలేదని తెలిపారు. అణగారిన వర్గాలు, శూద్రులు, మహిళల విద్యా అభ్యున్నతికి ప్రపంచంలోనే మొదటి పాఠశాలలను స్థాపించినవారిలో పూలే దంపతులు అగ్రగాములని ప్రసంగకులు పేర్కొన్నారు. "బానిసత్వాన్ని పోగొట్టే శక్తి విద్య మాత్రమేబీ కట్టుకథలు కాదు" అని పూలే చెప్పిన వాక్యం నేటికీ సమాజానికి ఆదర్శమని అన్నారు. సమసమాజ నిర్మాణం, సత్యశోధన, లింగ%-%జాతి వివక్షత నిర్మూలన కోసం పూలే జీవితాంతం పోరాడారని విద్యార్థులకు వివరించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో అధ్యాపక బృందం, పరిశోధకులు, ఫార్మసీ కళాశాల విద్యార్థిని%-%విద్యార్థులు భారీగా పాల్గొని పూలే దంపతుల సేవలను స్మరించుకున్నారు.



# టీబీ నుంచి కోలుకోవాలంటే చికిత్సతో పాటు పోషకాహారం తప్పనిసరి





### డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య

**హన్మకొండ, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్)**

దేశంలో 2030 నాటికి టీబీ వ్యాధిని పూర్తి స్థాయిలో నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య అన్నారు. టీబీ సోకే అవకాశం ఉన్న ఎనిమిది హై రిస్క్ గ్రూపులకు చెందిన వారి పై నియమిత పరీక్షలు, ఎక్స్‌రేలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు ప్రైవేట్ ఆసుపత్రులు, రెడ్‌క్రాస్, మనూస్ వంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో మొత్తం 434 పోషకాహార కిట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. డాక్టర్ అప్పయ్య తన స్వంత ఖర్చులతో ఇప్పటివరకు 18 మందికి టీబీ పోషణ్ కిట్లు అందజేసిన విషయాన్ని వెల్లడించారు. ఆరు నెలల చికిత్స అనంతరం లబ్ధిదారుల బరువులో పెరుగుదల స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు. రోగులతో ముఖాముఖిగా మాట్లాడినప్పుడు, ఆరోగ్య సిబ్బంది సమయానికి మందులు అందించడంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారని, పోషకాహార కిట్లు ఆర్థికంగా బలహీన వర్గాలకు ఎంతో మేలు చేశాయని, బలవర్ధక ఆహారం మరియు మందుల వల్ల త్వరగా కోలుకుని తిరిగి తమ రోజువారీ పనులను కొనసాగించగలిగామని రోగులు కృతజ్ఞతలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. టీబీ లక్షణాలు, చికిత్స, సమాజంలో ఉన్న అపోహలు (స్టిగ్మా) గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డీఎంహెచ్ఓ సూచించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్‌లా టీబీ మందులు జీవితాంతం వాడాల్సిన అవసరం లేదు. సమయానికి పూర్తి కోర్సు తీసుకుంటే టీబీ పూర్తిగా నయం అవుతుంది అని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే టీబీ నిర్మూలన లక్ష్యం సులభంగా సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్లు డాక్టర్ ప్రభుదాసు, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేష్, డెమో వి. అశోక్ రెడ్డి, సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ నుండి శ్రీ సదానందం, సూపరింటెండెంట్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యలతో మనస్పర్థలు

### భార్య బలవన్మరణంతో ఒంటరైన చిన్నారి

**నర్సీపట్నం,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

ఆర్థిక ఇబ్బందులు దంపతుల మధ్య మనస్పర్ధలకు దారితీయడంతో మాటామాటా పెరగడంతో క్షణికావేశానికి లోనైన భార్య ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. దీంతో వీరిద్దరి మూడున్నరేళ్ల బిడ్డ తల్లిలేని వాడయ్యాడు గొలుగొండ మండలం కొంగశింగికి చెందిన విశ్రాంత నేవీ ఉద్యోగి అరిట ప్రసాద్ (36) పదవీ విరమణ తరవాత వచ్చిన డబ్బు దాదాపు రూ. 20 లక్షలతో షేర్లు కొనుగోలు చేసి పూర్తిగా నష్టపోయాడు. పదిహేనేళ్లకు పైగా నేవీలో ఉద్యోగం చేసిన దాచుకున్న డబ్బు షేర్లలో కోల్పోవడంతోపాటు చేసిన అప్పులు తీర్చలేక ఊళ్లో అల్లరిపాలయ్యాడు. పదవీ విరమణ తరవాత అందిన సొమ్ముతో ఆనందంగా జీవిద్దామన్న తన మాట భర్త పెడచెవిన పెట్టడంతో భార్య భర్తని నిలదీసింది. ఇప్పటికే ఇల్లు గుల్లయిందని, భవిష్యత్తు అగమ్యగోచరమైందని.. ఎంత చెప్పినా మారేలా లేదని మనస్తాపానికి గురై భార్య లక్ష్మీపార్వతి (26) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కుటుంబంలో విషాదం అలముకుంది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# జోగుగూడెంలో సర్పంచ్ పదవికి వేలం

**ఖమ్మం,నవంబర్28(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సర్పంచి పదవి దక్కించుకోవడం కోసం పలువురు నేతలు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. పలుచోట్ల వేలం పాటలు సాగుతున్నాయి. గ్రామపంచాయితీ అభివృద్ధి కోసం అంటూ గ్రామ పెద్దలు ధరలు నిర్ణయిస్తున్నారు. ఈ క్రమంలోనే పలు చోట్ల ఆ పదవిని బహిరంగ వేలం వేస్తున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం జోగుగూడెం పంచాయతీ సర్పంచి పదవికి బహిరంగ వేలం వేశారు. వేలంలో ఏడుగురు అభ్యర్థులు పోటీపడగా.. వారిలో అత్యధికంగా ఒకరు రూ.20లక్షలకు సర్పంచి పదవిని దక్కించుకున్నారు. గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి వేలంలో వచ్చిన నగదు ఖర్చు చేయనున్నట్టు గ్రామస్థులు తెలిపారు. పూర్తిగా గిరిజన గ్రామమైన జోగుగూడెంలో 1350 మంది జనాభా ఉండగా. 800 మంది ఓటర్లు ఉన్నారు. రెండో దశలో ఈగ్రామంలో పోలింగ్ జరగనుంది. ఈనెల 30 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభమవుతుంది. సర్పంచి పదవికి వేలం పాట అనంతరం గ్రామస్థులు సంబరాలు చేసుకున్నారు.

## భారతదేశం యొక్క ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ విదేశాల్లో లెక్కచూపని (అక్రమ) ఆస్తులు కలిగి ఉన్నవారిపై తీసుకుంటున్న చర్యలకు సంబంధించినది.




**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

స్విట్జర్లాండ్‌తో సహా అనేక దేశాలతో భారత్ ఆటోమేటిక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ (ఏఈఓఐ) ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా, భారత పౌరులు ఆయా దేశాల బ్యాంక్‌లలో కలిగి ఉన్న ఖాతాల వివరాలు, లావాదేవీలు మరియు ఆస్తుల సమాచారం ఐటీ శాఖకు క్రమం తప్పకుండా అందుతోంది. ఇది పాత రహస్య స్విస్ ఖాతాల సమాచారాన్ని కూడా తెలుసుకోవడానికి దోహదపడుతుంది. మీ వార్తలో చెప్పినట్లుగా, ఈ జాబితాను ఐటీ శాఖ ఈ సమాచారం ఆధారంగానే సిద్ధం చేసింది.

**కఠిన చట్టాలు, జరిమానాలు:**

విదేశాల్లో లెక్కచూపని ఆస్తులు, ఆదాయాలపై చర్యలు తీసుకోవడానికి బ్లాక్ మనీ (అన్‌డిస్‌క్లోజ్డ్ ఫారిన్ ఇన్‌కమ్ అండ్ అసెట్స్) అండ్ ఇంపోజిషన్ ఆఫ్ ట్యాక్స్ యాక్ట్, 2015 వంటి కఠిన చట్టాలు అమలులో ఉన్నాయి. మీ వార్తలో పేర్కొన్న 30 శాతం పన్ను మరియు రూ. 10 లక్షల జరిమానా ఈ చట్టం కింద విధించే శిక్షల్లో భాగం. ఇటువంటి కఠిన శిక్షలు పన్ను ఎగవేతదారులలో భయాన్ని సృష్టిస్తాయి..నాయకులు/బడా బాబుల బినామీ ఆస్తులు: నాయకులు మరియు బడా బాబులు తమ విదేశీ ఆస్తులను నేరుగా కాకుండా బినామీల పేర్లతో లేదా షెల్ కంపెనీల ద్వారా దాచడానికి ప్రయత్నించినప్పటికీ, ఏఈఓఐ ఒప్పందాల ద్వారా బ్యాంక్ ఖాతా వివరాలు, ఫైనాన్షియల్ లావాదేవీల సమాచారం లభ్యం అవుతున్నందున, ఆ బినామీ లావాదేవీల మూలాన్ని (సోర్స్) మరియు అంతిమ లబ్ధిదారుడిని (ఉల్టిమేట్ బెనెఫిషరీ) గుర్తించడం ఐటీ శాఖకు సులువు అవుతుంది. కేంద్రం యొక్క ఈ చర్యలు, ముఖ్యంగా అంతర్జాతీయ సమాచార మార్పిడి కారణంగా, గతంలో ఎన్నడూ లేనంతగా విదేశీ అక్రమ ఆస్తులను గుర్తించగలుగుతున్నాయి. ఈ ప్రక్రియ నిజంగా అమలు జరిగి, లెక్కచూపని ఆస్తులు బయటకు వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంది.

# విద్యతోనే సాధికారత సాధ్యం

### కేయూ వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి




**హనుమకొండ, నవంబర్ 28(జై భీమ్ న్యూస్)**

విద్య ద్వారానే సమాజ అభివృద్ధి, వ్యక్తిగత సాధికారత సాధ్యమవుతుందని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా విశ్వవిద్యాలయ బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ సారథ్యంలో దూర విద్య ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు అర్పించి నివాళులు ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, మహిళా అభివృద్ధి, అణగారిన వర్గాల సాధికారత కోసం అహర్నిశలు శ్రమించి సమాజంలో మార్పు తీసుకువచ్చినవారు మహాత్మా పూలే దంపతులని పేర్కొన్నారు. నేటి యువత వారి సేవా భావం, సమానత్వ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి. సురేష్ లాల్, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, అలాగే పలు బోధనా%-%బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్రో ప్రయాణికులకు శుభవార్త

### స్టేషన్లలో వస్తువుల స్టోర్‌కు స్మార్ట్ లాకర్లు

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. ప్రయాణంలో భాగంగా మోసుకెళ్లాల్సిన అవసరం లేదు అనుకునే సమాన్లను మెట్రో స్టేషన్లలోనే స్టోర్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది . అన్ని మెట్రో స్టేషన్లలో స్మార్ట్ లాకర్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా ముందుగా ఏడు స్టేషన్లలో స్మార్ట్ లాకర్లను శుక్రవారం ప్రారంభించింది. హైదరాబాద్ నగరంలోని ఏడు మెట్రో స్టేషన్లలో ఆన్-డిమాండ్ స్మార్ట్ స్టోరేజ్ లాకర్ల సౌకర్యంను ప్రారంభించింది. హైదరాబాద్ మెట్రో స్టేషన్లలో ప్రయాణికులకు సౌకర్యం పెంచటంతో పాటుగా యుటిలిటీ ఆధారిత సేవలను విస్తరించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా అభివర్ణిస్తున్నారు. హెల్మెట్లు, సామాను, షాపింగ్ బ్యాగులు, బ్యాక్‌ప్యాక్‌లు సహా ఇతర వ్యక్తిగత వస్తువులను సురక్షితంగా భద్రపరచడం దీని ఉద్దేశం. దీంతో ప్రయాణికులు ఎలాంటి ప్రయాస లేకుండా ప్రశాంతంగా ప్రయాణించే అవకాశం కలుగుతుంది. స్మార్ట్ లాకర్స్ ప్రారంభ కార్యక్రమం ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో జరిగింది. టక్కీట్ స్మార్ట్ లాకర్లు సౌకర్యవంతమైన స్టోరేజ్ అనుభవాన్ని అందిస్తాయి. ప్రయాణికులు మూడు విధాలుగా కేవలం 30 సెకన్లలోపు స్మార్ట్ లాకింగ్ చేయవచ్చు. తొలుత స్మార్ట్ లాకర్ల సేవలు 7 స్టేషన్లలో లభ్యమవుతున్నాయి. అవి: మియాపూర్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఎల్ బి నగర్, ఉప్పల్, పరేడ్ గ్రౌండ్, హై-టెక్ సిటీ.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పరిశోధనల్లో విద్యార్థులు రాణించాలి కేయూ వీసీ ప్రొ. కే. ప్రతాప్ రెడ్డి



### డిసెంబర్‌లో నోబెల్ ప్రైజ్ డే ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

**హనుమకొండ, నవంబర్ 28(జై భీమ్ న్యూస్)**

విద్యతోనే ఆధునిక ప్రపంచంలో సాధికారత సాధ్యమవుతుందని, పరిశోధనల్లో విద్యార్థులు రాణించాల్సిన అవసరం ఉందని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. నోబెల్ బహుమతి పొందిన శాస్త్రవేత్తల ఆవిష్కరణలు విద్యార్థులకు గొప్ప మార్గదర్శకాలు అవుతాయని, అటువంటి స్ఫూర్తిని అనుసరించి విద్యార్థులు పరిశోధనలో ముందుకు సాగాలని సూచించారు. కేయూ స్వర్ణోత్సవాల సందర్భంగా రాబోయే డిసెంబర్ 9, 10 తేదీల్లో డీన్, స్టూడెంట్స్ అఫైర్స్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న నోబెల్ ప్రైజ్ డే సెలబ్రేషన్స్ బ్రోచర్‌ను వీసీ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వీసీ ప్రొ. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ. వి. రామచంద్రం, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మనోహర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కృష్ణవేణి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ. మామిడాల ఇస్తారి, విద్యార్థి కన్వీనర్లు వికాస్, శ్రేయ, హరిత పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలను తెలియజేస్తూ ప్రొ. మామిడాల ఇస్తారి, ప్రొ. మనోహర్, ప్రొ. కృష్ణవేణి పేర్కొన్నదేమంటే ఎ ఈ ఉత్సవాలు విద్యార్థుల్లో అంతర్జాతీయ శాస్త్రీయ అవగాహన పెంపొందించడానికి, నోబెల్ పురస్కార గ్రహీతల పరిశోధనలను స్మరించడానికి, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడ్డాయని చెప్పారు.

**డిసెంబర్ 9 - పోస్టర్ ప్రజెంటేషన్లు .. వక్తృత్వ పోటీలు**

డిసెంబర్ 9, 2025న యూనివర్సిటీకి చెందిన వివిధ విభాగాల్లో విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నారు. విభాగాల వారీగా అంశాలలో రసాయనశాస్త్రం - శాస్త్రం, సమాజాన్ని మార్చిన నోబెల్ రసాయన ఆవిష్కరణలు. భౌతికశాస్త్రం - నోబెల్ భౌతిక ఆవిష్కరణలు ఆధునిక ప్రపంచాన్ని ఎలా ఆకృతీకరించాయి. లైఫ్ సైన్సెస్ అండ్ ఫార్మసీ - నోబెల్ ఆవిష్కరణలు మానవ ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతాయి. ఆర్థిక శాస్త్రం - నోబెల్ ఆర్థికశాస్త్ర విజేతలు సమాజాలను ఎలా మార్చారు. ఇంగ్లీష్ - సాహిత్యంలో నోబెల్ విజేతలు ఎ ప్రపంచాన్ని మార్చిన స్వరాలు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు డిసెంబర్ 5, 2025 లోపు తమ పేర్లను విభాగాల వద్ద లేదా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలి.

**డిసెంబర్ 10: సెమినార్లు, ముగింపు సమావేశం**

డిసెంబర్ 10న సంబంధిత విభాగాల్లో నోబెల్ బహుమతి పొందిన పరిశోధనలపై నిపుణులతో సెమినార్లు నిర్వహించనున్నారు. అనంతరం సెనేట్ హాల్‌లో జరిగే ముగింపు కార్యక్రమంలో వీసీ, రిజిస్ట్రార్ ప్రధాన అతిథులుగా హాజరై, పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం వివిధ విభాగాల విద్యార్థులతో ప్రత్యేక నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమ విజయవంతం కావడానికి విద్యార్థి కమిటీ కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ ఆఫీసర్లు డాక్టర్ రాధికా, డాక్టర్ నిరంజన్ పాల్గొన్నారు.

## ప్రపంచ వ్యాపార నిర్వహణలో సమకాలీన సమస్యలపై జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

### కేయూ ఉపకులపతి ప్రొ. కె. ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ



**హన్మకొండ, నవంబర్ 28(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19, 20 తేదీల్లో జరగనున్న ప్రపంచ వ్యాపార నిర్వహణ పద్ధతుల్లో సమకాలీన సమస్యలు అనే రెండు రోజుల జాతీయ సదస్సు పోస్టర్‌ను కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టిఎస్ సిహెచ్ఈ) ఆర్థిక సహకారంతో ఈ సదస్సు నిర్వహించబడుతున్నదని, ప్రపంచ వ్యాపార రంగంలో చోటుచేసుకుంటున్న తాజా మార్పులు, సవాళ్లు, అవకాశాలపై నిపుణులతో చర్చలు, పరిశోధనా పత్రాల సమర్పణలు రెండు రోజుల పాటు జరుగనున్నాయని సదస్సు డైరెక్టర్, ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి. ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ప్రొ. కె. రాజేందర్, ప్రొ. పి. అమరవేణి, ప్రొ. పి. వరలక్ష్మి, ప్రొ. ఎస్. నరసింహచారి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రహేమాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కామర్స్ విభాగ అధ్యాపకులు లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి శాడా, డాక్టర్ ఏ. సురేష్, డాక్టర్ అజ్మీరా రమేష్, డాక్టర్ కె. సోమశేఖర్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ బక్కి శ్రీనివాస్, డాక్టర్ ఏ. సునీత, డాక్టర్ మయూరి శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులను ఉపకులపతి అభినందించారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే 126వ వర్ధంతికి ఘన నివాళులు



**కాజీపేట దర్గా, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్)**

మహాత్మా జ్యోతిరావు పూలే 126వ వర్ధంతి సందర్భంగా కాజీపేట దర్గా చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. సింగరపు రవిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ మోడం సమ్మయ్య, సాంబన్న చేతుల మీదుగా పూలమాలలు వేసి పూలే జయంతిని పురస్కరించుకున్నారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మొట్టమొదటి సంఘసంస్కర్త. సమాజంలో అంటరానితన నిర్మూలనకు కృషి చేసిన మహానేత. స్త్రీ విద్యా ప్రాధాన్యతను ప్రపంచానికి మొదటగా చూపించిన మహోన్నతులు. తన శ్రీమతికి విద్యను నేర్పి, సమాజంలో స్త్రీలకు విద్యా హక్కు ఉందని నిరూపించారు," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ హనుమకొండ జిల్లా చైర్మన్ అంకెశ్వరపు రామచందర్ రావు కూడా హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దర్గా ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో ఎదులాపురం రాంచందర్, కునుమల్ల రవీందర్, విజయ్, కుమార్, శ్రీనివాస్, ఎండీ. ఇంత్యాజ్, మహబూబ్, వీరాస్వామి, వీరన్న, దారధన, పురుషోత్తం, బండి రాములు, దశరథం, రమేష్, మియాజనీ తదితరులున్నారు. దర్గా జేఏసీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## మానవ హక్కుల కార్యకర్తల జన్మదిన వేడుక

### పెద్దపల్లి జిల్లా సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్



**పెద్దపల్లి, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్)**

బి అండ్ జి మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ఫౌండర్, చైర్మన్ భయపనేని వెంకటేశ్వర్లు మరియు తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రావుల తిరుపతయ్య గారి జన్మదినం సందర్భంగా పెద్దపల్లి జిల్లా మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేకంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ చైర్మన్, మహిళా చైర్మన్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కోసం ఈ ఇద్దరు నాయకులు నిరంతరం పోరాటం చేస్తూ, ప్రజల హక్కులను కాపాడటంలో కీలక భూమిక పోషిస్తున్నారు అని కొనియాడారు. వారి సేవలకు సంఘం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల చైర్మన్ బొడ్డుపల్లి వెంకటేష్, బాలు, ఓదెల మండల చైర్మన్ తోడి సురేష్, పెద్దపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొన్నారు.

## సంగెం మండలంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద





**వరంగల్/సంగెం, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్)**

సంగెం మండలం పల్లారుగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శుక్రవారం సందర్శించి పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సిబ్బంది సమన్వయం, ప్రజా సౌకర్యాలపై ఆమె వివరంగా ఆరాతీశారు. కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో కూడా మాట్లాడారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణ, కష్టపడి చదివే ధోరణి, విజ్ఞానపరమైన ఆసక్తి వంటి గుణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి పట్టుదల కీలకమని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, న్యాయంగా, సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడిఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన తహసిల్దార్

**మహబూబాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

భూ భారతి రికార్డుల్లో పేరును నమోదు చేయడానికి లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామ శివారులోని పడమటి తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్యా బాలు అనే రైతు తన తండ్రి మరణించారు. భూక్యా స్వామి మృతి చెందడంతో తండ్రిపేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద భూ భారతి రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి తహసీల్దార్ వీరగంటి మహేందర్‌ను కలిశాడు. రూ. 25వేల లంచంను డిమాండ్ చేశారు. దీంతో చేసేది లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం 15 వేల రూపాయలు ఇస్తూ శుక్రవారం ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.

## గర్భస్రావ నియంత్రణ చట్టం కమిటీ సమావేశం

### సురక్షిత సేవల బలోపేతంపై అధికారులు దృష్టి



**హన్మకొండ, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్)**

మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (గర్భస్రావ నియంత్రణ చట్టం) కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో నిర్వహించబడింది. సమావేశంలో జిల్లాలోని అనుమతి పొందిన ఆసుపత్రుల్లో జరుగుతున్న గర్భస్రావాల ప్రక్రియ, రికార్డుల నిర్వహణ, వైద్య పర్యవేక్షణ, చట్టపరమైన నిబంధనల అమలు వంటి అంశాలను విస్తృతంగా సమీక్షించారు. అధికారులు మాట్లాడుతూ అబార్షన్లు అధికంగా నమోదవుతున్న ఆసుపత్రుల్లో ఆడిట్ నిర్వహించి వారు నమోదు చేస్తున్న కారణాలను పరిశీలించాలని సూచించారు. అలాగే ఈ ప్రక్రియలో ఆర్ఎంపీలపై మరింతగా మానిటరింగ్ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో గర్భస్రావాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు పునరుద్ఘాటించబడాయి. 12%-%20 వారాల గర్భస్రావం ఒక గైనకాలజిస్టు పర్యవేక్షణలో, 20%-%24 వారాల గర్భస్రావం ఇద్దరు గైనకాలజిస్టుల పర్యవేక్షణలో నిర్వహించవచ్చని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 24 వారాలకు పైగా గర్భస్రావం కోరిన మహిళను తప్పనిసరిగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి రిఫర్ చేయాలి, అక్కడ ముగ్గురు వైద్యులతో కూడిన మెడికల్ బోర్డు పరిశీలించి అనుమతి ఇస్తుందని తెలిపారు. ఇటీవలి కాలంలో ఎంటిపి కిట్లను పర్యవేక్షణ లేకుండా, గైనకాలజిస్టుల సూచన లేకుండానే స్వప్రయోగం చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి అని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల మహిళల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నట్లు గుర్తించి, ఎంటిపి కిట్ల నియంత్రణ కోసం డ్రగ్ కంట్రోల్ అథారిటీ సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. కిట్ల డిస్ట్రిబ్యూటర్లపై కూడా నిఘా ఉంచాలని సూచించారు. అబార్షన్లపై అవగాహన పెంపు, పర్యవేక్షణ బలోపేతం కోసం భరోసా సిబ్బంది, గ్రామ సహాయక సంఘాలు, మహిళా శిశు సంక్షేమ శాఖలను క్షేత్రస్థాయిలో భాగస్వాములుగా చేర్చి పని చేయాలని నిర్ణయించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, ఎంటిపి చట్టం ప్రధాన లక్ష్యం సురక్షిత గర్భస్రావ సేవలను అందించడం, అసురక్షిత గర్భస్రావాల వల్ల మాతృ%-%శిశు మరణాలను తగ్గించడం అని తెలిపారు. అనుమతి పొందిన ఆసుపత్రులు గర్భస్రావాలకు సంబంధించిన రికార్డులను కచ్చితంగా నమోదు చేసి, రిపోర్టులను ప్రతినెల డీఎంహెచ్ఓ కార్యాలయానికి పంపడం తప్పనిసరి అని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, కమిటీ సభ్యులు డాక్టర్ ఎల్. రాధిక, డాక్టర్ కే. రాధిక, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మహేష్, డివిజనల్ పంచాయతీ అధికారి గంగాభవాని, ఎఫ్ఎంఎం సంస్థ ప్రతినిధి శ్రీ శ్రీకాంత్, మాత శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, స్టాటిస్టికల్ అధికారి జి. ప్రసన్నకుమార్, డెమో వి. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు





**నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే**

**లబ్ధిదారుల కుటుంబానికి వస్త్రాలు అందించి ఆశీర్వాదం**

**హాసన్ పర్తి, నవంబర్ 28(జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహానికి శుక్రవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. మరుపాక అనిత%-%శివ దంపతులకు ప్రభుత్వం నుండి కేటాయించిన ?5 లక్షల ఆర్థిక సహాయంతో గృహ నిర్మాణం పూర్తికాగా, ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలతో వినూత్నంగా అలంకరించిన ఈ గృహంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు గారు పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే నాగరాజు దంపతులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించి, వారి కుటుంబం సుఖసంతోషాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ ప్రజలతో ముచ్చటించిన ఆయన, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద కుటుంబాలకు చేరడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గ్రామంలో పర్యటించి, స్థానిక సమస్యలను తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే నాగరాజు**

కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా గృహరహితులకు ఇళ్లు నిర్మించేందుకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా వేలాది కుటుంబాలకి సొంతిల్లు కల నెరవేరుతోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, వేగం రెండూ కీలకం. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రతి లబ్ధిదారుడు ప్రయోజనం పొందేలా చూడాలి, అన్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని, ప్రతి ఇంటి సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో తానూ కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్ఫోలు రవి, మారుతా రవి, రమేష్ రెడ్డి, అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హాసన్‌పర్తి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్‌లు 30వ తేదీ నుండి ప్రారంభం

**హాసన్‌పర్తి, నవంబర్ 28(జై భీమ్ న్యూస్)**

గ్రామపంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు-2025కు సంబంధించి హాసన్‌పర్తి మండల పరిధిలో సర్పంచ్, వార్డ్ మెంబర్ పదవుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు అధికారికంగా తెలియజేశారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు సంబంధించి నామినేషన్లు క్లస్టర్ వారీగా స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

**క్లస్టర్ వారీగా నామినేషన్ కేంద్రాలు...**

అనంతసాగర్ క్లస్టర్ - అనంతసాగర్, జయగిరి, మడిపల్లి, సీతంపేట క్లస్టర్ - సీతంపేట, గుంటూరుపల్లి, పెంబర్తి, నాగారం క్లస్టర్ - నాగారం, సీతనాగారం, సుదనపల్లి, సిద్ధాపూర్ క్లస్టర్ - సిద్ధాపూర్, హెచ్.సి.ఎన్ తండా, భైరన్‌పల్లి, మల్లారెడ్డిపల్లి క్లస్టర్ - మల్లారెడ్డిపల్లి, కొత్తపల్లి, అర్వపల్లి. నామినేషన్లు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలలోనే స్వీకరించబడతాయి. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

## చిరంజీవి ట్రస్ట్‌కు విదేశీ విరాళాలు

**కేంద్రం అనుమతి లభ్యం**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

మెగాస్టార్ చిరంజీవి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు మరో అవకాశం చిక్కింది. చెప్పనవసరం లేదు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వేలాది మందికి ఆయన సహాయం అందించారు. అయితే ఆయన సేవాగుణం నుంచే ఉద్భవించినదే 'చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్'. దాదాపు 27 ఏళ్లుగా ఈ సంస్థ ద్వారా బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ సేవలతో ఎంతో మంది రక్తం, నేత్రాలు పొంది పునర్జీవనం పొందుతున్నారు. కరోనా సమయంలో కూడా ఈ ట్రస్ట్ విశేష సేవలను అందించింది. తాజాగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఒక శుభవార్తను ప్రకటించింది. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఎఫ్‌సీఆర్‌ఏ కింద నమోదు చేసుకునేందుకు కేంద్ర హోంశాఖ అవకాశం కల్పించింది. దీనిద్వారా ఈ ట్రస్ట్ ఇకపై విదేశాల నుంచి కూడా విరాళాలు తీసుకునే వెసులుబాటును పొందింది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ అధికారులు అధికారికంగా ప్రకటించారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం 2010 ప్రకారం ఎఫ్‌సీఆర్‌ఏ అనుమతి తప్పనిసరి చేయడంతో, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ చేసుకున్న అప్పీల్‌కు ప్రస్తుతం అనుమతి లభించింది.

## ఇమ్రాన్ మరణవార్త పుకార్లు మాత్రమే

**తాలిబన్ ప్రభుత్వం కుట్ర అన్న ఇమ్రాన్ సన్నిహితుడు**

**ఇస్లామాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

పాకిస్తాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ మరణ పుకార్లు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ క్రమంలో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఆయన సహచరుడు ఫవాద్ చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ నేషనల్ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫవాద్ చౌదరి మాట్లాడుతూ.. ఇమ్రాన్ మరణ పుకార్లు తాలిబన్ల కుట్ర అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో ఆఫ్ఘన్ తాలిబాన్ చీఫ్ ముల్లా హైబతుల్లా హత్యకు గురయ్యారని పాకిస్తాన్ మీడియా కథనాలు ప్రచురించింది. దీనికి కౌంటర్‌గా ఇమ్రాన్‌ను జైల్లో చంపేశారంటూ ఇప్పుడు ఆఫ్ఘాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. ఇమ్రాన్ ఖాన్ మరణంపై ఊహాగానాలు ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య తప్పుడు సమాచార ఎదురుకాల్పుల్లో భాగమని స్పష్టం చేశారు. అయితే షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ఇమ్రాన్ ఖాన్‌కు భయపడుతోందని అన్నారు. జైల్లో ఆయన ధైర్యంగా ఉన్నారని.. జైలు అధికారులు కూడా ఇమ్రాన్ మరణ పుకార్లను ఖండించారని గుర్తు చేశారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇమ్రాన్ ఖాన్‌కు భయపడుతోంది కాబట్టే ఆయన ఫోటోలు విడుదల చేయడం లేదని ఎద్దేవా చేశారు. పాకిస్తాన్?లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా ఇమ్రాన్ ఖాన్ గత ఎన్నికలలో సాధించిన దానికంటే ఎక్కువ సీట్లు సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. రావల్పిండిలోని అడియాలా జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్ కొన్ని వారాల నుంచి బయటికి కనిపించడం లేదు. భద్రతా కారణాలు చెబుతూ జైలు అధికారులు అతని కుటుంబీకులను కూడా కలవనివ్వడం లేదు. దీంతో వారం ప్రారంభంలో ఆఫ్ఘనిస్తాన్ టైమ్స్ సహా ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన అనేక సోషల్ మీడియా హ్యాండిల్స్ రావల్పిండిలోని అడియాలా జైలులో ఇమ్రాన్ హత్యకు గురయ్యారని పేర్కొన్నాయి. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఈ కుట్రకు కుట్ర పన్నారని ఆరోపించారు. ఇమ్రాన్ ఖాన్ చనిపోయాడంటూ ఒక ఫొటోను కూడా విడుదల చేశాయి. దీంతో పీటీఐ కార్యకర్తలు, ఆయన కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఇమ్రాన్ ను చూపించాలని అడియాలా జైలు ముందు ఆందోళనకు దిగారు.

## వెంటనే వరిధాన్యం సేకరించాలి

**కోత మిషన్లు అందుబాటులోకి తేవాలి**

**కౌలురైతు సంఘం నేతల డిమాండ్**

**అమరావతి,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

రైతుల నుంచి ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. వరి పండే ప్రాంతాల్లో కోతలు చేపట్టేందుకు కోత మిషన్లు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెరిగిన పెట్టుబడులు, మొంథా తుపాను కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ధాన్యాన్ని నూర్పిడి చేస్తే, 22 శాతం వరకూ తేమ ఉన్నందున ఇంకా ఆరబెట్టాలని రైతు సేవా కేంద్రం సిబ్బంది వెనక్కి పంపుతున్నారని చెప్పారు. ప్రభుత్వ ప్రకటనలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదన్నారు. ధాన్యంలో తేమ 22 శాతం ఉంటే మిల్లర్లతో మాట్లాడుకోవాలని, ట్రాన్స్‌పోర్టు ఖర్చులు, కాటా కూలీ రైతే భరించాలని కొందరు సిబ్బంది ఒత్తిడి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సంచులు కూడా అందుబాటులో లేవన్నారు. ఒకవైపు వాతావరణం, మరోవైపు ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని తెగనమ్ముకోవాల్సి వస్తుందని వెల్లడించారు. దీంతో మిల్లర్లు రూ.1,770 చెల్లించాల్సిన బస్తాకు రూ.1,300 నుంచి రూ.1,400 మాత్రమే రైతులకు చెల్లిస్తున్నారని తెలిపారు. రైతులను దళారులు ఈ విధంగా దోపిడీ చేస్తున్నా అధికార యంత్రాంగం నిద్ర నటిస్తుందన్నారు. పర్యటనలు, ప్రకటనలు చేస్తే రైతాంగానికి ఊరట కలగదని, తేమ శాతం ఎక్కువగా ఉన్నా నిబంధనలు సడలించి కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దిత్వా తుఫాన్‌తో ఎపిలో వర్షాలు

**అధికారులను అప్రమత్తం చేసిన ప్రభుత్వం**

**ప్రజలకు అందుబాటులో ఉండాలని హోంమంత్రి ఆదేశం**

**అమరావతి,నవంబర్ 28(జై భీమ్ న్యూస్:**

శ్రీలంకలో మొదలైన దిత్వా తుఫాను ఏపీని తాకే అవకాశం ఉండడంతో ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసింది. ప్రజలకు మెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థ స్థితిలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని హోంమంత్రి అన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. కోస్తా తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని సూచనలు చేశారు. ఈ క్రమంలో ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి సూచించారు. రైతాంగం వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు. నైరుతీ బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతానికి ఇది శ్రీలంకకు 80 కిలోమీటర్ల దూరంలో, పుద్దుచ్చేరికి 480 కిలోమీటర్లు, చెన్నైకి 580 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన ఆరుగంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతోంది. ఈనెల 30 నైరుతీ బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, పుద్దుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో కోస్తా, రాయలసీమలో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెల్లకూడదని, రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. రేపు మధ్యాహ్నం నుంచి దిత్వా తుఫాను ప్రభావం కోస్తా జిల్లాల్లో, రాయలసీమలో ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

## నెల్లూరులో సిపిఎం కార్యకర్త దారుణ హత్య

**నెల్లూరు,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

నెల్లూరు పట్టణం వేదాయపాళెం సమీపంలో ఆర్ డి టీ కాలనీలో సిపిఎం కార్యకర్త, యువనాయకుడు, కళాకారుడు కె. పెంచలయ్యను కొంతమంది దుండగులు కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. నెల్లూరు జనరల్ హాస్పిటల్ మార్చురీలో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉంచారు. సిపిఎం నాయకత్వం, కార్యకర్తలు నెల్లూరు జనరల్ హాస్పిటల్ కు పెద్ద ఎత్తున చేరుకొన్నారు. పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు. పెంచలయ్య హత్యను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. అసాంఘిక గంజాయి గూండాల దాడిలో హత్యకు గురైన పెంచలయ్య మృతికి సంతాపం ప్రకటించారు. హత్య చేసిన గూండాలను పట్టుకుని కట్టినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేసారు. ఆ ప్రాంతంలో గంజాయి బారిన పడకుండా యువతను చైతన్య పరుస్తున్నందున ఓర్చుకోలేని గంజాయి వ్యాపారం చేస్తున్న ముఠా ఈ అఘాయిత్యానికి పాల్పడిందని పేర్కొన్నారు. ఇలాంటి ముఠాలను కఠినంగా అణచివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

## తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

**డ్రగ్స్ ముఠాలో 2వేలమంది పెడ్లర్లు**

**50మంది నైజీరియన్ల అరెస్‌తో కదులుతున్న డొంక**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది. నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్ సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది. మల్నాడు రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది. దేశవ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్ వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది. రికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ డ్రగ్స్ ఆపరేషన్‌ను ఛేదించింది. ఢిల్లీలో అరెస్ట్ చేసిన 50 మందిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఈ టీమ్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వీరిని హైదరాబాద్‌కు తరలించిన తర్వాత కోర్టులో హాజరుపరచనుంది. అనంతరం వీరిని మరింత లోతుగా విచారణ జరపనుందని తెలుస్తోంది. ఈ విచారణలో మరిన్నీ కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈగల్ టీమ్ భావిస్తోంది. ఈ విచారణలో వీరు చెప్పే కీలక ఆధారాలతో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని సమాచారం.

## మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకలు

**డిసెంబర్ 1నుంచి 6 వరకు రవీంద్రభారతిలో నిర్వహణ**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

మహానటి సావిత్రి 90వ జయంతి సభలను నిర్వహించబోతున్నట్లు ఆమె కూతురు విజయ చాముండేశ్వరి ప్రకటించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో డిసెంబర్ 1 నుంచి 6 వరకు 'సావిత్రి మహోత్సవ్' పేరిట ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రముఖ కళా సంస్థ 'సంగమం' ఫౌండేషన్‌తో కలిసి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో సావిత్రి గారి సినిమాల ప్రదర్శన, పాటల పోటీలు ఉంటాయి. డిసెంబర్ 6న జరిగే సావిత్రి 90వ జయంతి సభలో 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలైన నాగ్ అశ్విన్, ప్రియాంకా దత్, స్వప్నాదత్, 'సావిత్రి క్లాసిక్స్' పుస్తక రచయిత సంజయ్ కిషోర్, ప్రచురణకర్త బొల్లినేని కృష్ణయ్యని ప్రత్యేకంగా సత్కరించనున్నారు. మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ సభకి భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారు. చలన చిత్ర ప్రముఖులు ఆత్మీయ అతిథులుగా విచ్చేయనున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem STRUGGLE FOR JUSTICE TV సామాన్యుడి ఆయుధంగా

# మున్సిపాలిటీల విలీనానికి బిజెపి వ్యతిరేకం: రామ్

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

జీహెచ్ఎంసీలో పలు మున్సిపాలిటీలను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు వెల్లడించారు. మున్సిపాలిటీ విలీనం అశాస్త్రీయంగా ఉందన్నారు. మజ్లిస్ పార్టీకి లబ్ది చేకూర్చేందుకే మున్సిపాలిటీలను విలీనం చేస్తున్నారని ఆరోపించారు. విలీనంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. ఏ ప్రాతిపదికన విలీనం చేస్తున్నారో చెప్పాలన్నారు. శివారు మున్సిపాలిటీల తీరు అధ్వాన్నంగా ఉందని, ఇప్పుడు మరింత అధ్వాన్నంగా మారగలదని అన్నారు.

# తాగి వచ్చి నిత్యం వేధింపులు

**తట్టుకోలేక హత్య చేసిన భార్య**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

రోజూ మద్యం తాగి వచ్చి వేధిస్తున్న భర్తను వదిలించుకునేందుకు అతడిని భార్య అంతమొందించింది. కుమారుడు, మరొకరితో కలిసి మెడకు టవల్ బిగించి హత్య చేసింది. ఈ ఘటన మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ దేవేందర్‌నగర్‌కు చెందిన బండారు అంజయ్య (55) ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్. అతనికి భార్య ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. నిత్యం మద్యం తాగివచ్చి భార్య, పిల్లలను వేధింపులకు గురి చేస్తున్నాడు. గురువారం రాత్రి భార్య బుగమ్మ, కుమారుడు రాజు, బంధువు శేఖర్‌తో కలిసి అంజయ్య మద్యం తాగారు. అర్ధరాత్రి భార్య, కుమారుడు, బంధువు కలిసి అంజయ్య మెడకు టవల్ బిగించి ఊపిరాడకుండా చేసి చంపేశారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన అంజయ్య కుమార్తెను గదిలో బంధించారు. జరిగిన విషయం కుమార్తె చెప్పడంతో పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలవరం వద్ద ఐకానిక్ బ్రిడ్జి

**మంత్రులతో సిఎం చంద్రబాబు**

**అమరావతి,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

పోలవరం వద్ద ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పోలవరం పూర్తికి వేగంగా పనులు సాగుతున్నాయని అన్నారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత.. వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. 2027 మే నాటికి పోలవరం పూర్తి చేయాలనేది లక్ష్యమని, గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజధాని రైతులు సంతృప్తికరంగా ఉన్నారని తెలిపారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేసేందుకు కేంద్రం సహకరిస్తోందని చెప్పారు. పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సూచించారు. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, పాడేరు వైద్య కళాశాలలు త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు.

# బెదిరింపులకు ఆధునిక భారత్ లొంగదు

**మన రక్షణ కవచం సుదర్శన చక్రం**

**ఉడిపి పర్యటనలో ప్రధాని మోడీ**

**బెంగళూరు,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

ఆధునిక భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుందని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం. గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం అన్నారు.. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుందని మోదీ తెలిపారు.అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణెళింద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకన కిండి నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు. అనంతరం లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలను ఆయన అలవోకగా పఠించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మోదీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. 'భారత భాగ్య విధాత' అనే బిరుదును ప్రదానం చేశారు.

# ఉడుపితో అనుబంధం విడదీయరానిది

**బెంగళూరు,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

ఉడుపి రావడం తనకు చాలా ప్రత్యేకమైంది అని ప్రధాని మోడీ అన్నారు. కర్ణాటకలోని ఉడుపిలో మోడీ పర్యటించారు. అంతకముందు భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల నుంచి ప్రజలు పూల వర్షం కురిపించారు. అనంతరం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠానికి వచ్చారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు. జగద్గురు శ్రీ శ్రీ సుగుణెళింద్ర తీర్థ స్వామీజీ విశ్వగీత పర్యాయ.. ప్రధాని మోడీని సత్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఉడుపి జనసంఘ్, భారతీయ జనతా పార్టీకి సుపరిపాలన నమునాకు కర్మభూమిగా పేర్కొన్నారు. 1968లో ఉడుపి ప్రజలు జనసంఘ్ నుంచి వీఎస్.ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకున్నారని గుర్తుచేశారు.

# కో..అంటే కోకాపేట..కోట్లల్లో ఎకరం

**తాజాగా ఎకరం 151 కోట్లకు అమ్మకం**

**నియోపోలీస్ ప్లాట్ల వేలంలో రికార్డుస్థాయి ధరలు**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

భూమిలో బంగారం పండుతుందని అంటుంటారు. కానీ భూములు బంగారమయ్యాయని ఇప్పుడు నిరూపితం అయ్యింది. హైదరాబాద్ లో భూముల విలువ బంగారాన్ని మించి పెరిగిపోయి రికార్డు సృష్టిస్తున్నాయి. కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేలంలో కోకాపేట నియోపోలీస్ భూములు రికార్డు స్థాయి ధర పలికాయి. రెండో విడత వేలంలో ఎకరాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. 151 కోట్ల రూపాయలు పలికి హెచ్ఎండిఎకు కోట్లు కురిపించాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపొలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్లు ఆదాయం లభించింది. హైదరాబాద్ కోకాపేట్ లో ఉన్న భూముల రెండో విడత ఈ-వేలం శుక్రవారం ముగిసింది. నియోపోలిస్ దగ్గర ఉన్న ప్లాట్ నెంబర్ 15 లో ఎకరానికి 151 కోట్ల 25 లక్షలు పలికిన ఎకరం ధర పలికి రికార్డు సృష్టించింది. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో ఎకరం ధర 147 కోట్ల 75 లక్షలు పలికింది.రెండో విడత వేలంలో భాగంగా 9.06 ఎకరాల భూమిని వేలం వేసిన ఊఓఆం .. 1,3 కోట్ల 52 లక్షల ఆదాయాన్ని పొందింది. ఎ÷-లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలకు గాను 609 కోట్ల 55 లక్షలు పొందినట్లు ఊఓఆం అధికారులు తెలిపారు. అదే విధంగా ఎ÷-లాట్ నెంబర్ 16 లో 5.03 ఎకరాలకు గాను 743 కోట్లు పొందినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో రికార్డు స్థాయిలో ఎకరానికి 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే.. కోకాపేట నియోపోలిస్ లో 29 ఎకరాలతో పాటు మూసాపేట దగ్గర ఉన్న 16 ఎకరాల భూములకు వేలం వేసేందుకు సిద్ధమైంది హెచ్ఎండీఏ.డిసెంబర్ 3, 5 తేదీల్లో మిగతా ఎ÷-లాట్లకు ఈ వేలం జరగనుంది. కోకాపేట్ నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లు, కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు 70 కోట్లు, మూసాపేట్ ప్లాట్ల కు 75 కోట్ల చొప్పున ప్రారంభ ధరను నిర్ణయించింది హెచ్ఎండీఏ. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేసే వారికి ఆకాశమే హద్దుగా ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునేందుకు అనుమతులు ఇస్తారు. ఈ లేఅవుట్‌లో అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.40 ఎకరాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్స్, 45 మీ. వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలను కల్పించారు. అలాగే కమర్షియల్, రెసిడెన్సీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ల అవసరాలకు భవనాలు నిర్మించుకునేందుకు అనుమతించనున్నారు.

# అమరావతి నిర్మాణానికి రుణం

**రూ.7,500 కోట్ల రుణానికి ప్రభుత్వం ఆమోదం**

**అమరావతి,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అమరావతి కోసం రూ.7,500 కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎన్ఏబీఎఫ్ఐడీ నుంచి ఈ రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదించింది. తీసుకోనున్న రూ.7,500 కోట్ల రుణానికి హామీ ఇస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. రాజధాని నిర్మాణం కోసం సీఆర్డీఏ కమిషనర్ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. ఈ నిధులను రాజధాని అమరావతి అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ కమిషనర్‌కు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను గురువారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేశ్ కుమార్ జారీ చేశారు.

# సర్‌తో అంతం కాదు..ఆరంభం

**మున్ముందు అన్నీ తొలగిస్తారు: అఖిలేశ్**

**లక్నో,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

ఎన్నికల సంఘం చేపడుతోన్న ఎస్ఐఆర్ ప్రజలను వలసపాలనలో కంటే దారుణమైన స్థితిలోకి నెడుతుందని సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ శుక్రవారం వ్యాఖ్యానించారు. ఇది దేశ ప్రజలకు వ్యతిరేకంగా పెద్ద కుట్ర అని అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని మోసం చేయడమేనని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నేడు ఓట్లకు కోత పెడుతున్నారు. రేపు భూమి రికార్డులు, రేషన్ కార్డులు, కులధ్రువీకరణపత్రాలు, రిజర్వేషన్లు, అనంతరం మధ్యతరగతి ప్రజల బ్యాంక్ ఖాతాలు, లాకర్ల నుండి కూడా వారి పేర్లు తొలగించబడతాయని అన్నారు. ఇది దేశ ప్రజలకు వ్యతిరేకంగా జరుగుతోన్న పెద్ద కుట్ర అని, దీంతో వలసపాలనలో కన్నా దారుణమైన పరిస్థితికి దారితీస్తుందని అన్నారు. మనమంతా మేల్కొని ప్రతి ఓటును రక్షించుకోవాల్సిన సమయమని ప్రతిపక్షపార్టీలకు సూచించారు. ఎస్ఐఆర్ కింద జరుగుతున్న మోసాన్ని ఆపాలని పౌరులకు విజ్ఞప్తి చేశారు.

# సిసిఐ పత్తి కొనుగోళ్లలో నిర్లక్ష్యం

**అధికారుల తీరుకు నిరసనగా రైతుల ఆందోళన**

**నంద్యాల,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

నంద్యాల జిల్లా కేంద్రంలోని మురారి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతుసంఘం నేతలు ఆరోపించారు. నాణ్యత ప్రమాణాల పేరుతో గత రెండు రోజుల నుండి పత్తి కొనుగోలు చేయకుండా రైతుల్ని ఇబ్బంది పెడుతున్నారు. దీంతో రైతులు ఆగ్రహించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఎం పార్టీ నాయకులను కలిశారు. విషయం తెలుసుకున్న నాయకులు సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. శుక్రవారం ఉదయం నుండి సీసీ ఐ అధికారులను బయటికి వెళ్ళనివ్వకుండా లోపలనే అడ్డగించి, ఎలాంటి షరతులు లేకుండా, కొనుగోలు కేంద్రానికి తెచ్చిన మొత్తం పత్తిని రైతుల నుండి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి, రమేష్ కు మార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు, జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు నరసింహ నాయక్, వి .బాల వెంకట్, పి.నరసింహ, కృష్ణ తదితరులు రైతులకు అండగా నిలబడి రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్, టి. రామచంద్రుడులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పత్తి కొనుగోలు కోసం పెట్టిన షరతుల వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతున్నదని, స్లాట్ బుకింగ్ పేరుతో పది రోజులు కాలయాపన జరిగిందని తీరా కొనుగోలు కేంద్రాలకు పత్తిని తెచ్చిన తర్వాత నాణ్యత పేరుతో అధికారులు వెహికల్స్ వెనక్కి తిప్పి పంపడం దుర్మార్గమైన చర్య అన్నారు. సిసిఐ అధికారులు మధ్య దళారులు ఇచ్చే కమీషన్లకు ఆశపడి నాణ్యతగా ఉన్న పత్తిని కూడా బాగోలేదంటూ రిజెక్ట్ చేస్తుండడం దుర్మర్గమైనచర్యగా అభివర్ణించారు. సుదూర ప్రాంతాల నుంచి కొనుగోలు కేంద్రంకు వచ్చిన వెహికల్ బాడుగలు, భోజనం ఖర్చులు, లోడింగ్ అన్లోడింగ్ ఖర్చులు, వీటన్నిటితో పాటు స్లాబుల పేరుతో రేటులో మోసం ఫలితంగా రై తాంగం తీవ్రంగా నష్టాల పాలవుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు నిబంధనలను సడలించాలని, సిసిఐ పెట్టే నిబంధనలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్రంతో మాట్లాడి రద్దు చేయించాలని, రైతాంగం పండించిన మొత్తం పత్తిని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం ఉపయోగించుకొని స్లాట్ బుకింగ్ సమయంలోనే నాణ్యతను పరిశీలించి అక్కడే రైతులకు అర్థమయ్యేలా చెప్పి పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద కు పత్తి రైతులు తీసుకొని వెహికల్స్ వెళ్లాలా లేదా వంటి నిర్ణయాన్ని సిసిఐ అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. చాలా సమయం వరకు అధికారులు రైతులు పట్టు విడవకుండా సమస్య పరిష్కారం అయ్యేవరకు వెళ్లే ప్రసక్తి లేదని కూర్చోవడంతో చివరకు అధికారులు జోక్యం చేసుకొని వెంటనే కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. చివరకు అధికారులకు కూడా రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని వెంటనే సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, ఓర్వకల్, డోన్, క్రిష్ణగిరి మండలాల ప్రత్తి రైతులు ఉన్నారు.

# సమస్యలు పరిష్కరించని కాంగ్రెస్

**నగరంలో అధ్వాన్న రోడ్లను పట్టించుకోరా**

**మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా ఏదైనా చిన్న సమస్యను కూడా పరిష్కరించలేదని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. ఉప్పల్ హైదరాబాద్ రోడ్డును రెండేళ్లయినా బాగు చేయడంలో విఫలం అయ్యారని అన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం లో ఉండగా జాతీయ రహదారిని బాగు చేయాలన్న ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. గత రెండేళ్లుగా ఎందుకు దీనిపై అశ్రద్ధగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. నగరంలో అనేక రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎంతసేపు ఎలక్షన్లు కలెక్షన్లు అన్న రీతిలో పాలన సాగుతోందని ప్రభాకర్ మండిపడ్డారు. బిసి రిజర్వేషన్ల పేరుతో ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న భూములను అప్పనంగా కొట్టేసే ప్రయత్నం సాగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాలకు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ హెచ్చరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లుగా ఉందని అన్నారు. వసతుల కల్పన లేకుండా పరిధి విస్తరిస్తే ఏం లాభమని అన్నారు.

# టిటిడి పరకామణి కేసు

**సిఐడి విచారణకు వైవి సుబ్బారెడ్డి హాజరు**

**విజయవాడ,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

పరకామణి కేసులో సీఐడీ విచారణకు మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం విజయవాడలోని సీఐడీ కార్యాలయానికి హాజరయ్యారు. వైవీ సుబ్బారెడ్డిని అడిషనల్ డీజీ రవి శంకర్ అయ్యన్నర్ విచారించారు. రెండు గంటల పాటు విచారణ సాగగా.. వైవీ సుబ్బారెడ్డి స్టేట్‌మెంట్‌ను సీఐడీ అధికారులు రికార్డ్ చేశారు. రెండు రోజుల క్రితం టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి, సీఎస్‌వో నరసింహ కిషోర్‌లను సీఐడీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి కేసు డాక్యుమెంట్లను సీఐడీ కార్యాలయానికి అధికారులు తెప్పించుకున్నారు. డిసెంబర్ 2వ తేదీలోపు ఏపీ హైకోర్టులో కేసు నివేదికను సమర్పించాల్సి ఉంది. దీంతో ఈ కేసుకు సంబంధించి సీఐడీ కసరత్తు ముమ్మరం చేసింది. కాగా.. విచారణ అనంతరం వైవీ మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి విషయంలో తనను సీఐడీ ప్రశ్నించిందని.. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని తెలిపారు. తన హయాంలో దొంగతనం జరిగిందని అడిగారని అన్నారు. తన పిరియడ్ అయ్యాక ఇది బయట పడిందని ఆయన తెలిపారు. ఆరోజు ఈ విషయం ఎవరు దాచారో తనకు తెలియదని చెప్పుకొచ్చారు. ఈ విచారణను రాజకీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. టీటీడీ లడ్డూ, పరకామణి విషయంలో దోషులుగా చూడొద్దన్నారు. నిష్పక్షపాతంగా విచారణ చేసి దోషులను శిక్షించాలని కోరారు. విచారణకు అన్నివిధాలా సహకారం అందిస్తామని సీఐడీ అధికారులకు చెప్పామని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# అంబర్‌పేట ఎస్ఐ గన్ మిస్ కేసు

**కొనసాగుతున్న విచారణ**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

అంబర్‌పేట్ ఎస్ఐ గన్ మిస్సింగ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గన్ మిస్సింగ్‌పై ఎస్ఐ భానుప్రకాష్ రెడ్డి పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ పెట్టానో గుర్తులేదు అంటూ సమాధానాలు ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భాను ప్రకాష్ ఐదు నెలల క్రితమే గన్‌ను మిస్ చేశాడు. జర్నీలో ఎక్కడో బ్యాగ్ పోగొట్టుకున్నా అని చెబుతూ వచ్చాడు. అయితే గత ఐదు నెలల నుంచి గన్ మిస్ అయిన విషయాన్ని పై అధికారులకు చెప్పకుండా ఎస్ఐ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. మరొక ఉద్యోగం రావడంతో ఏపీకి వెళ్లేందుకు ఎన్వోసీని ఎస్ఐ అడుగగా.. సర్వీస్ రివాల్వర్ ఇవ్వాలని వారు సూచించారు. దీంతో అసలు బండారం బయటపడింది. ఎస్ఐ భానుప్రకాష్ తన గన్‌ను మిస్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో అంబర్‌పేట్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ కొనసాగుతోంది.రోవైపు పోలీసు శాఖకు మచ్చ తెచ్చే విధంగా ఎస్ఐ ప్రవర్తించినట్లు తెలుస్తోంది. బెట్టింగ్‌లను ఆపాల్సిన ఎస్ఐ.. విపరీతంగా బెట్టింగ్‌లు ఆడి లక్షలు పోగొట్టుకున్నట్లు సమాచారం. అంతే కాకుండా బెట్టింగ్ కోసం ఏకంగా తన పొలాన్నే అమ్ముకున్న వైనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కడప జిల్లాలో ఉన్న రాయచోటిలో పొలాలను ఎస్ఐ అమ్ముకున్నాడు. దాదాపు రూ.96 లక్షలకు పైగా డబ్బులను ట్రాన్సాక్షన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

**42శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం**
**కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కిన అధికార పార్టీ**
**బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శ**

**హనుమకొండ,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పూర్తి వ్యతిరేకత ఉందని.. ఇక, భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలిచే అవకాశమే లేదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే భాజపాతోనే సాధ్యం. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సరిగా చేయలేదు. కుల ధ్రువీకరణ పత్రం కోసం సర్వర్లు పని చేయక అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ తుంగలో తొక్కింది. బీసీ రిజర్వేషన్లపై డ్రామాలాడింది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఈటల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాల కు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# రాజధాని కోసం మరో 16వేల ఎకరాలు

**ల్ఆయండ్ పూలింగ్‌లో చేపట్టడానికి సిద్ధం**
**ఎపి కేబినేట్ భేటీలో నిర్ణయం**
**రైతుల అనుమతితోనే సేకరిస్తామన్న మంత్రి నారాయణ**

**అమరావతి,నవంబర్28(జై భీమ్ న్యూస్) :**

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేపట్టాలని రాష్ట్ర కేబినెట్‌లో ఆమోదం తెలిపింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ అవసరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ దశలో మరో16 వేల ఎకరాల సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన పక్రియపై ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. మొదటి దశలో ప్రభుత్వ భూమి16 వేల ఎకరాలు సీఆర్డీఏకు ప్రభుత్వం అప్పగించింది. రాజధాని అమరావతి కోసం మొత్తం 50 వేల ఎకరాలు రైతుల నుంచి భూ సమీకరణ చేపట్టాలని ప్రభుత్వం భావించింది. మొదటి దశలో రైతుల నుంచి 34 వేల ఎకరాల సమీకరణ.. రెండో దశలో మరో 16 వేల ఎకరాలపై కసరత్తు చేస్తోంది. త్వరలో ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను సీఆర్డీఏ విడుదల చేయనుంది. మొత్తం ప్రభుత్వ భూమి, రైతుల వద్ద నుంచి తీసుకున్న భూమితో కలిపి 74 వేల ఎకరాలలో రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టనుంది. రెండో విడత భూ సమీకరణకు సంబంధించి 7 గ్రామాల్లో భూ సేకరణ చేయనుంది. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, ఎంద్రాయిలో 2,166 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాల భూ సమీకరణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20, 494 ఎకరాల భూ సేకరణ ద్వారా సీఆర్డీఏ తీసుకోనుంది. రాజధాని విస్తరణలో భాగంగానే మలిదశ భూ సమీకరణ చేపడుతున్నామని మంత్రి నారాయణ తెలిపారు. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రైల్వే స్టేషన్, స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం, స్మార్ట్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్‌కు 16,666 ఎకరాలు సమీకరిస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్స్ నిర్వహించే స్థాయిలో అంతర్జాతీయ క్రీడానగరం నిర్మిస్తామని తెలిపారు. రైతుల అంగీకారంతోనే భూ సమీకరణ చేస్తామని స్పష్టం చేశారు. 5వేల ఎకరాల్లో విమానాశ్రయం నిర్మించనున్నట్టు వివరించారు. గతంలో ఇచ్చిన ప్రయోజనాలనే రైతులకు అందిస్తామని అన్నారు. కొండప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూమి కూడా తీసుకుంటామన్నారు. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తామన్నారు. అమరావతి రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్టు నారాయణ తెలిపారు.

# ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ

**మోడీపై మరోమారు రాహుల్ విమర్శలు**
**పార్లమెంటులో చర్చిస్తామని వెల్లడి**

**న్యూఢిల్లీ,నవంబర్28(జై భీమ్ న్యూస్) :**

దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నగర వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, పిల్లల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. అనేక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇక ప్రజలు బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వాతావరణం మరింత దారుణంగా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఢిల్లీ వాసులు కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఢిల్లీలో జీవించలేక పోతున్నామని వాపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలో అత్యవసర ఆరోగ్య పరిస్థితిని విధించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనని కోరారు. నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకటే చెప్పారు. బిడ్డలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నారని. నీరసించి పోవడమే కాకండా భయపడు తున్నారని చెప్పారు. ఆందోళనగా ఉంటున్నారని వాపోయారు. మోడీ జీ.. భారతదేశ పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మీరెలా మౌనంగా ఉండగల్గుతున్నారు? మీ ప్రభుత్వానికి ఎందుకు అత్యవసర ప్రణాళిక లేదు. జవాబుదారీతనం లేదా? అంటూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితిని పరిష్కరించడానికి దేశానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరమన్నారు. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు-సాకులు, పరధ్యానాలు కాదని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చ జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. డిసెంబర్ 1 నుంచే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. నవంబర్ 30న ఆల్ పార్టీ మీటింగ్ జరగనుంది.

# గోవాలో 77 అడుగుల శ్రీరాముడి కంచు విగ్రహం

**ప్రధాని మోడీ చేతుల మీదుగా ఆవిష్కరణ**





**గోవా,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

దక్షిణ గోవా కనకోన పట్టణంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం లో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఎత్తైన శ్రీరాముని కంచు విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. సాధువులు, సంతులతో తనకున్న ఆధాత్మిత అనుబంధాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మఠం 550వ వార్షికోత్సవంపై ఆర్గనైజేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్ ముకుంద్ కామత్ మాట్లాడుతూ, 15,000 మంది ఈ ఈవెంట్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. శంకర్ మహదేవన్, అనూప్ జలోటా తదితర ప్రముఖ కళాకారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం తొలి సారస్వత బ్రాహ్మిణ్ వైష్ణణ మఠమని పీఎంఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ గోవాలోని పార్టగాలిలో మఠం ప్రధాన కార్యాలయం ఉంది. 13వ శతాబ్దంలో జగద్గురు మధ్వాచార్యులు స్థాపించిన ద్వైత సిద్ధాంతాన్ని ఈ మఠం అనుసరిస్తుందని పేర్కొంది.

# కెసిఆర్ దీక్ష చేసినప్పుడు మీరంతా ఏమయ్యారు

**విమర్శకులకు మాజీమంత్రి తలసాని విసుర్లు**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద అవాకులు చవాకులు పేలినంత మాత్రాన ఆయన చరిత్ర మారదని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. 2009 నవంబర్ 29వ తేదీన నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చరిత్ర అని ఆయన అభివర్ణించారు. ఈ దీక్షపై పలువురు సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొత్త బిచ్చగాళ్లు పొద్దు ఎరగరు అన్నట్లుగా కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?.. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడి దంటూ ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలను తలసాని శ్రీనివాసయాదవ్ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బతుకమ్మ పేరుతో ఆనాడు తమ ప్రభుత్వం చీరలు పంచితే.. ప్రస్తుతం ఇందిరమ్మ చీరలంటూ పేరు మార్చారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ చీరలు పంపిణీకి కేసీఆర్ తన పేరు పెట్టుకోలేదని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి తలసారి స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్ర తెలియని వాళు ్ళ మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళు.. తెలంగాణ ఏర్పాటు చేసే సమయంలో ఎక్కడున్నారంటూ? ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించకుంటే.. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళకి పదవి ఎక్కడిదని కాంగ్రెస్ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చారని నిండు అసెంబ్లీలోనే కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వాళ్ళ లాగా మూర్ఖుల్లా తాము మాట్లాడమని తలసాని శ్రీనివాసయాదవ్ స్పష్టం చేశారు.

# ఎసిబికి చిక్కిన తహసిల్దార్

**మహబూబాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

భూ భారతి రికార్డుల్లో పేరును నమోదు చేయడానికి లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామ శివారులోని పడమటి తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్యా బాలు అనే రైతు తన తండ్రి మరణించారు. భూక్యా స్వామి మృతి చెందడంతో తండ్రిపేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద భూ భారతి రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి తహసీల్దార్ వీరగంటి మహేందర్‌ను కలిశాడు. రూ. 25వేల లంచంను డిమాండ్ చేశారు. దీంతో చేసేది లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం 15 వేల రూపాయలు ఇస్తూ శుక్రవారం ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.

# చిరంజీవి ట్రస్ట్‌కు విదేశీ విరాళాలు

**కేంద్రం అనుమతి లభ్యం**

**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

మెగాస్టార్ చిరంజీవి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు మరో అవకాశం చిక్కింది. చెప్పనవసరం లేదు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వేలాది మందికి ఆయన సహాయం అందించారు. అయితే ఆయన సేవాగుణం నుంచే ఉద్భవించినదే 'చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్'. దాదాపు 27 ఏళ్లుగా ఈ సంస్థ ద్వారా బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ సేవలతో ఎంతో మంది రక్తం, నేత్రాలు పొంది పునర్జీవనం పొందుతున్నారు. కరోనా సమయంలో కూడా ఈ ట్రస్ట్ విశేష సేవలను అందించింది. తాజాగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఒక శుభవార్తను ప్రకటించింది. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఎఫ్‌సీఆర్ఏ కింద నమోదు చేసుకునేందుకు కేంద్ర హోంశాఖ అవకాశం కల్పించింది. దీనిద్వారా ఈ ట్రస్ట్ ఇకపై విదేశాల నుంచి కూడా విరాళాలు తీసుకునే వెసులుబాటును పొందింది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ అధికారులు అధికారికంగా ప్రకటించారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం 2010 ప్రకారం ఎఫ్‌సీఆర్ఏ అనుమతి తప్పనిసరి చేయడంతో, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ చేసుకున్న అప్పీల్‌కు ప్రస్తుతం అనుమతి లభించింది.

# పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్

**1నుంచి రేవంత్ జిల్లాల పర్యటన**



**హైదరాబాద్,నవంబర్28(జై భీమ్ న్యూస్):**

పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్ ఇలావుంటి. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటించనున్నారు. తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలుస్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.

# డిప్యూటి సిఎం రాజోలు పర్యటనలో అపరిచత వ్యక్తి

**అపరిచిత వ్యక్తి వైకాపా నేతగా గుర్తింపు**

**అమరావతి,నవంబర్28(జై భీమ్ న్యూస్) :**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో ఒక అపరిచిత వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్‌కు చేరువలో సంచరించినట్లు తెలుస్తోంది. ఆ రోజు శంకరగుప్తం డ్రయిన్ మూలంగా దెబ్బతిన్న కొబ్బరి తోటలు పరిశీలిస్తున్న సమయంలో, అధికారులతో సంభాషిస్తున్న సందర్భంలో, ఆ తర్వాత కార్యక్రమంలో సదురు వ్యక్తి పవన్ కల్యాణ్‌కు సమీపంలో సంచరించారు. అతడు రాజోలు నియోజకవర్గం లోని వైకాపా కార్యకర్త అని డిప్యూటీ సీఎం కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో అధికారులు అతని వ్యవహార శైలి, కదలికపై అనుమానం వ్యక్తం చేస్తూ.. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అతడి కదలికలు, కార్యక్రమానికి జారీ చేసిన పాస్ అతడికి చేరడంపై సందేహాలను ఎస్పీకి వివరించారు. వెంటనే విచారణ చేపట్టి.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## అయ్యప్ప భక్తులకు శుభవార్త

న్యూఢిల్లీ: అయ్యప్ప స్వామి భక్తులకు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శుభవార్త తెలిపింది. శబరిమలకు వెళ్లే మాలధారులు విమానాల్లో 'ఇరుముడి' తో ప్రయాణించొచ్చని తాజాగా వెల్లడించింది. విమానంలో కొబ్బరికాయలను స్వాములు తమ వెంట తీసుకెళ్లొచ్చని చెప్పింది. అయ్యప్ప స్వాముల నుంచి వచ్చిన వినతుల మేరకు, వారి సౌకర్యార్థం నిబంధనలను సడలించామని ఏఏఐ పేర్కొంది. ఈ నిబంధన అక్టోబర్ 28 శుక్రవారం నుంచి అమల్లోకి వస్తుందని ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వెల్లడించింది.

# స్పిరిట్ షూట్‌లో ప్రభాస్ బిజీ

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో



వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్' షూటింగ్ మొదలైంది.స్పిరిట్' కోసం రంగంలోకి దిగారు కథానాయకుడు ప్రభాస్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ముస్తాబవుతున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రిరీ కథానాయిక. ఇటీవలే లాంఛనంగా మొదలైన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకుంది. దీనికోసం ప్రభాస్ గురువారం సెట్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం ఆయనపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో ఈ షూట్ నిర్విరామంగా కొనసాగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా భారీ హంగులతో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. ప్రభాస్ ఇందులో శక్తిమంతమైన ఐపీఎస్ అధికారిగా సరికొత్త లుక్‌తో కనువిందు చేయనున్నారు. దీనికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. హీరో ప్రభాస్ శుక్రవారం నుంచి నేరుగా 'స్పిరిట్' సెట్స్‌లో జాయిన్ అయ్యారు. ప్రభాస్ తన షెడ్యూల్‌లో భాగంగా డిసెంబర్ నెలాఖరు వరకు హైదరాబాద్‌లో తన పాత్రకు సంబంధించిన సన్నివేశాలను పూర్తి చేయనున్నారు. ఈ షెడ్యూల్ పూర్తయిన తర్వాత, చిత్ర బృందం న్యూ ఇయర్ విరామం తీసుకోనుంది. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే 'స్పిరిట్' చిత్ర యూనిట్ అంతా విదేశాలకు పయనం కానుంది. సినిమా రెండో షెడ్యూల్ వచ్చే ఏడాది ప్రారంభంలో మెక్సికోలో మొదలుకానుంది. మెక్సికోలో చిత్రీకరించే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా తనదైన మార్కుతో ఈ చిత్రాన్ని ఎలా రూపొందిస్తారనే దానిపై ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.

# వారణాసిలో చిన్నప్పటి మహేశ్‌గా దర్శన్



దర్శక దిగ్గజం రాజామౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేశ్ బాబు నటిస్తున్న భారీ చిత్రం వారణాసి. ఈ పాన్ వరల్డ్ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల రిలీజ్ చేసిన 'రుద్ర' గ్లిమ్స్ కు భారీ స్పందన లభించింది. ప్రస్తుతం హైదరాబాద్ లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో షూట్ జరుగుతోంది. ఈ షెడ్యూల్ లో మహేశ్ చిన్నప్పటి సన్నివేశాలు తీస్తున్నారు. అయితే మహేశ్ చిన్నప్పటి రోల్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొడుకు భార్గవ్ నటిస్తున్నాడని రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేశాయి. ఈ విషయమై వారణాసి టీమ్ ను సంప్రదించగా అసలు అటువంటిది ఏమి లేదని తేల్చి చెప్పారు. ఎన్టీఆర్ కొడుకు నటిస్తున్నాడనేది పక్కా ఫేక్ న్యూస్. ఇక్కడే మరో ఆసక్తికర విషయం తెలిసింది. సూపర్ స్టార్ కృష్ణ చిన్నల్లుడు ప్రిన్స్ మహేశ్ బాబు బావ హీరో సుధీర్ బాబు కుమారుడు దర్శన్ నటిస్తున్నాడు. అందుకు సంబంధించి షూట్ కూడా చేస్తున్నారు. సుధీర్ బాబు చిన్న కొడుకు దర్శన్ ఆల్రెడీ అడివి శేష్ గూఢచారి, మహేష్ బాబు సర్కారు వారి పాట సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా కనిపించాడు. దర్శన్ నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. అలాగే హను రాఘవపూడి డైరెక్షన్ లో వస్తున్న ఫౌజీలోను ప్రభాస్ చిన్నప్పటి రోల్ లో దర్శన్ నటించబోతున్నాడు.



# 'నీ రేటెంత?' అని అడుగుతున్నారు

## సోషల్ మీడియా వేధింపులపై నటి గిరిజా ఓక్ ఆవేదన

ప్రముఖుల వ్యక్తిగత జీవితాలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్స్ ఇటీవల అధికమయ్యాయి. దీని కారణంగా వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మరాఠీ నటి గిరిజా ఓక్ తనకు ఎదురవుతున్న చేదు అనుభవాలను పంచుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మరాఠీ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు పొందిన గిరిజా ఓక్, ఇటీవల ఒక చిన్న వీడియో క్లిప్‌తో సోషల్ మీడియాలో సంచలనం సృష్టించారు. దీంతో ఆమెను అనుసరించే వారి సంఖ్య అనూహ్యంగా పెరిగింది. అయితే, ఈ పాప్యులారిటీ సినిమా అవకాశాలు తీసుకురాకపోగా, తీవ్రమైన వేధింపులను తెచ్చిపెట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్య ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వచ్చిన పాప్యులారిటీ వల్ల జీవితంలో పెద్దగా మార్పు రాలేదని, కానీ అసభ్యకరమైన కామెంట్లు, మెసేజ్‌లు మాత్రం విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నీ రేటు ఎంత?", "ఒక గంటకు ఎంత తీసుకుంటావు?" లాంటి నీచమైన సందేశాలు రోజూ వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆన్‌లైన్‌లో ఇలా ప్రవర్తించేవాళ్లే బయట కనిపిస్తే కనీసం కన్నెత్తి కూడా చూడరని, ఎంతో గౌరవంగా మాట్లాడతారని చెప్పారు. కానీ ఆన్‌లైన్‌లో మాత్రం నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని గిరిజా ఆవేదన చెందారు. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సెలబ్రిటీలు ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ వేధింపులపై మరోసారి చర్చకు దారితీశాయి.